quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 230 | ఆదివారం, మే 12 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476

క్విక్ టుడే తెలుగు దినపత్రిక www.quicktodaynews.com

## ప్రచారం ముగియడంతో

# 144 సెక్షన్ అమలు

- 13న ఎన్నికలు ... జూన్ 4న కౌంటింగ్
- నలుగురు కన్నా ఎక్కువ మంది గుమిగూడొద్దు
- ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచారానికి నో
- స్థానికేతరులు ఆయా ప్రాంతాలు విడిచి వెళ్లాలి
- పేపర్లలో ప్రకటనల కోసం ముందస్తు అనుమతి
- కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలో 232 పోలింగ్ కేంద్రాలు
- ఈవీఎంలు తరలించే వాహనాలకు జీపీఎస్ అనుసంధానం
- ఇప్పటి వరకు రూ.320 కోట్ల నగదు సీజ్
- పోలింగ్ విధుల్లో లక్ష 90 వేల మంది సిబ్బంది
- 175 కంపెనీల కేంద్ర భద్రతా బలగాలతో నిఘా
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ వెల్లడి



**హైదరాబాద్,మే11క్విక్ టుడే న్యూస్ :** లోక్ సభ ఎన్నిక నేపథ్యంలో శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రచారం ముగిసింది. ఆ తరవాత తెలంగాణ రాష్ట్రంలో 144 సెక్షన్ అమలవుతోందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ తెలిపారు. నలుగురు కన్నా ఎక్కువ మంది గుమిగూడొద్దని స్పష్టం చేశారు. ఎలక్ట్రానిక్ మీడియాలో ఆరు గంటల నుంచి ప్రచారం చేయొద్దని తేల్చి చెప్పారు. జూన్ 1వ తేది సాయంత్రం 6.30 నిమిషాల వరకు 144 సెక్షన్ ఉంటుందని వివరించారు. మే 13వ తేదీన కొన్ని సంస్థలు సెలవు ఇవ్వడం లేదని తెలుస్తోంది. ఆ రోజు సెలవు ఇవ్వకుంటే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ హాల్, హోటళ్లలో ఇతర జిల్లాలకు చెందిన వ్యక్తులు వెళ్లి పోవాలని వికాస్ రాజ్ సూచించారు. పేపర్లలో ప్రకటనల కోసం ముందస్తు అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. 160 కేంద్ర కంపెనీల బలగాలు రాష్ట్రంలో ఇప్పటికే మోహరించాయని వివరించారు. ఇతర రాష్ట్రాల నుంచి 20 వేల పోలీస్ బలగాలు వచ్చాయని పేర్కొన్నారు. ప్రతి పార్లమెంట్ సెగ్మెంట్‌లో రెండు బ్యాలెట్ యూనిట్లు ఉంటాయని వివరించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలో 232 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వికాస్ రాజ్ స్పష్టం చేశారు. ఈవీఎంలు తరలించే వాహనాలకు జీపీఎస్ ఉంటుందని, వాటిని సీఈఓ ఆఫీస్ ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తుందని సీఈవో వికాస్ రాజ్ తెలిపారు. రూ.320 కోట్ల నగదు ఇప్పటి వరకు సీజ్ చేశామని వివరించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై 8600 కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు. లక్ష 90 వేల మంది పోలింగ్ విధుల్లో

మిగతా 5లో...

## రాజ్యాంగాన్ని మార్చడమే

# బిజెపి లక్ష్యం

- రిజర్వేషన్లు తొలగించడమే కర్తవ్యం
- బిజెపి వస్తే మళ్లీ నిరంకుశ విధానాలు
- హిందూ-ముస్లింలు - కొట్లాడుకుంటే ఆనందించే పార్టీ
- పటాన్చెరు ప్రచారంలో సిఎం రేవంత్ విమర్శలు
- నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు

**హైదరాబాద్,మే11క్విక్ టుడే న్యూస్ :** దేశం సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలనే లక్ష్యంతో భాజపా ఈ ఎన్నికల్లో ముందుకెళ్తోందని ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను రద్దు చేయాలని కుట్ర చేస్తున్నారన్నారు. రిజర్వేషన్ల రద్దు ప్రాతిపదికన ఎన్నికలు జరుగుతున్నాయని ధ్వజమెత్తారు.



పటాన్‌చెరులో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. లక్ష మెజారిటీతో మధును గెలిపించాలని కోరారు. బిజెపికి పిచ్చిపట్టిందని,హిందూ ముస్లింలు పొడుకుని రక్తం పారిస్తే తద్వారా ఆ పార్టీ సీట్లను గెలుచుకోచూస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. మెదక్ ప్రాంతంలో మౌళిక వసతులు సరిగా లేవని, ఈ ప్రాంతానికి గోదావరి నీళ్లు రావాలన్నా, మెట్రో రైలు రావాలన్నా, మాదిగల వర్గీకరణ జరగాలన్న, ముదిరాజ్ కులస్తులను బిసి–డి గ్రూప్ నుంచి బిసి–ఏ గ్రూపులోకి మారాలన్న కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును గెలిపించాలన్నారు. మతాలు, కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టాలని భాజపా యత్నిస్తోందని రేవంత్ ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలుంటేనే పెట్టుబడులు వస్తాయని, యువతకు ఉపాధి లభిస్తుందని చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ పని చేస్తోందన్నారు. భారాస హయాంలో పటాన్‌చెరు ప్రాంతంలో అభివృద్ధి జరగలేదన్నారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ ఫ్రంట్‌కు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వలేదని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను మార్చేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు.

మిగతా 5లో...

## పార్లమెంట్ ఎన్నికలకు కట్టుదిట్టమైన

# భద్రతా చర్యలు

- నిష్పక్షపాతంగా నిర్వహించడానికి విస్తృతమైన ఏర్పాట్లు
- మీడియాకు తెలంగాణ డీజీపీ రవిగుప్తా వెల్లడి



**హైదరాబాద్,మే11 క్విక్ టుడే న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికల కోసం కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేశామని తెలంగాణ డీజీపీ రవిగుప్తా తెలిపారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించడానికి విస్తృతమైన బందోబస్తు ఏర్పాట్లను చేశామన్నారు. ఎన్నికల్లో భద్రత నిమిత్తం 73 వేల 414 సివిల్ పోలీసులు, 500 తెలంగాణ స్పెషల్ పోలీస్ బలగాలు,164 కంపెనీల సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్, తమిళనాడుకు చెందిన మూడు స్పెషల్ ఆర్మ్ ఫోర్స్, 7000 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన హోంగార్డులు ఎన్నికల భద్రత విధుల్లో

మిగతా 5లో...

## కాంగ్రెస్ మూల్యం

# చెల్లించుకోబోతోంది

- ఎక్కడా ప్రజాస్పందన లేకుండా సభల నిర్వహణ
- నా రాజకీయ అనుభవంతో చెబుతున్నా..మేం గెలుస్తున్నాం
- కాంగ్రెస్, బిజెపిలకన్నా మాకే ఎక్కువ సీట్లు వస్తాయి
- రాష్ట్ర ప్రగతిని పక్కన పెట్టిన సిఎం రేవంత్
- చిల్లర రాజకీయాలతో అభాసుపాలు చేస్తున్నారు
- మీడియా సమావేశంలో కెసిఆర్ వెల్లడి



**హైదరాబాద్,మే11క్విక్ టుడే న్యూస్ :** తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించబోతోందని, ఆ పార్టీపై ప్రజల ఆగ్రహంతో ఉన్నారని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పాలనలో విఫలం అయ్యారని, చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ రాష్ట్రం ఎలా ముందుకు వెళ్లాలో ఆలోచించడం లేదన్నారు. శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పాలనపై మండిపడ్డారు. రాష్ట్రాభివృద్ధిపై కాంగ్రెస్ తక్కువ దృష్టి పెట్టిందని,అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులైనా ఏయే రంగాల్లో ఏం చేయబోతున్నారో చెప్పలేదు. అమూల్య సమయాన్ని చిల్లర రాజకీయాల కోసం వెచ్చిస్తున్నారు. అసెంబ్లీలో శ్వేత పత్రాలు విడుదల చేసి, ప్రతిపక్షంపై విమర్శలు చేశారు. రాష్ట్ర పురోగతి గురించి అసలు మాట్లాడలేదు. ఆ వైఫల్యమే కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించబోతోంది. ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. అది ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా కనిపిస్తుంది. రాజకీయ అనుభవం తోనే ఇది చెబుతున్నా. అధికారంలో ఉన్న పార్టీ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ వస్తే, సరూర్‌నగర్ స్టేడియంలో అభాసుపాలయ్యారు. మూడు పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించిన జరిగిన సభకు కనీసం మూడు వేల మంది కూడా రాలేదు. సీఎం సభల్లోనూ ఖాళీ

మిగతా 5లో...

## కాంగ్రెస్ గెలిస్తేనే

# పేదలకు మేలు

- కామారెడ్డి రోడ్‌షోలో ప్రియాంక



**కామారెడ్డి,మే11క్విక్ టుడే న్యూస్ :** ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవాలని ప్రియాంక గాంధీ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ గెలిస్తేనే పేదలకు మేలు జరుగుతుందన్నారు. కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఉపాధి కూలీ రూ.400కు పెంచుతామన్నారు. ప్రతి మహిళా అకౌంట్లో రూ. లక్ష వేస్తామని హామీ ఇచ్చారు. కామారెడ్డిలో ప్రియాంకగాంధీ రోడ్ షో నిర్వహించారు. సిఎం రేవంత్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, షబ్బీర్ అలీలు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రియాంక గాంధీమాట్లాడుతూ ఈ దేశం అహింస, సత్యంపై అధారపడి ఉందన్నారు. .

మిగతా 5లో...

## కాంగ్రెస్, బీజేపీలకు ఓటుతో

# బుద్ధి చెప్పాలి

- అరచేతిలో వైకుంఠం చూపి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసింది
- ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలే
- ఈశ్వరుడికి, కోటీశ్వరుడికి జరిగే పోటీలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి
- చెన్నూరు బహిరంగ సభలో ధ్వజమెత్తిన కేటీఆర్



వివరాలు 3లో

## ముగిసిన నాలుగోదశ

# ఎన్నికల ప్రచారం

- శనివారం సాయంత్రం 6గంటలకు మైకులు బంద్
- ప్రచారంలో హోరెత్తించిన రాహుల్, ప్రియాంక, నడ్డా, అమిత్ షా
- తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలకు పోలింగ్
- ఏపిలో - ఏపీలో 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాలకు ఎన్నికలు
- జోరుగా ప్రచారం చేసిన కూటమి నేతలు..సిఎం జగన్
- రెండు రాష్ట్రాల్లోనూ మూతపడ్డ మద్యం, కల్లు దుకాణాలు



**న్యూఢిల్లీ,మే11క్విక్ టుడే న్యూస్ :** దేశవ్యాప్తంగా నాలుగోదశ లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగిసింది. తెలుగు రాష్ట్రాలైన ఏపీ, తెలంగాణలో కూడా మైకులు మూగబోయా యి. చివరి రోజున ప్రచారాలతో హోరెత్తించారు. చివరి రోజు అమిత్ షా, నడ్డా, రాహుల గాంధీ, ప్రియాంకలు ప్రచారంతో మోరెత్తించారు.

మిగతా 5లో...



## ఐదేళ్లలో తెలంగాణకు

# లక్షల కోట్ల నిధులు

- మిగులు బడ్జెట్ రాష్ట్రం ఇప్పుడు అప్పులపాలు
- తెలంగాణలో 10 ఎంపీ సీట్లు తప్పక గెలుస్తున్నాం
- మీడియా సమావేశంలో అమిత్ షా వెల్లడి

వివరాలు 5లో

# పీర్జాదిగూడలో కాంగ్రెస్ పార్టీ భారీ బైక్ ర్యాలీ

**- సునీత మహేందర్ రెడ్డిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపిస్తాం**
**- ప్రచారంలో సైనికుల్లా పనిచేస్తున్న కాంగ్రెస్ శ్రేణులకు కృతజ్ఞతలు**
**- పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి**







**పీర్జాదిగూడ, క్విక్ టుడే న్యూస్ :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి శ్రీమతి సునీత మహేందర్ రెడ్డి గారికి మద్దతుగా 800 ద్విచక్ర వాహనాలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మేడిపల్లి లోని చేనిగిచర్ల ఎక్స్ రోడ్ నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ మేడిపల్లి, పర్వతపూర్, పీర్జాదిగూడ, బుధనగర్, మల్లికార్జున నగర్, పీ అండ్ టీ కాలనీ ల మీదుగా దిగ్విజయంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో లో ముఖ్య అతిథులుగా టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ శాసనసభ్యులు మాలిపెద్ది సుదీర్ రెడ్డి,డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,పట్నం సునీత మహేందర్ రెడ్డి కుమార్తె మనీషా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న అభయహస్తం ఆరు గ్యారెంటీ హామీలు ప్రజలలో విశేషా ఆదరణ పొందుతున్నాయని,అన్ని వర్గాల ప్రజల సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీకి లభిస్తుందని మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజార్టీతో పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేస్తూ, గత 20 రోజులుగా ప్రతిరోజు ఎండలను లెక్కచేయకుండా ప్రచారం నిర్వహిస్తున్న నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని,ఈరోజు బైక్ ర్యాలీలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులకు, ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని రవి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, దర్గా దయాకర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు శ్రీలత భద్రునాయక్, కార్పొరేటర్లు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్లు, వార్డ్ ఇంచార్జ్ లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సెల్ నాయకులు, మహిళా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు బీఆర్ఎస్ గెలవబోతోంది

**- కెసిఆర్ ను కోల్పోయామని భావన ప్రజలలో ఉంది**
**- సూర్యాపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి**






**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మే 11, (క్విక్ టుడే ) :** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు టిఆర్ఎస్ గెలవబోతుందని మాజీ మంత్రి సూర్యపేట ఎమ్మెల్యే గుంతకల్లు జగదీశ్వర్ రెడ్డి వెల్లడించారు. శనివారం యాదగిరి భువనగిరి జిల్లా ఎన్నికల ప్రచారంలో భాగంగా భువనగిరి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ రోడ్ షో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. కెసిఆర్ ను కోల్పోయామని భవన ప్రజలలో బలంగా ఉంది అన్నారు.బడే భయ్యా ,చోటే భయ్యా కేసీఆర్ పైన చేసిన ఏ ఆరోపణలు నిజం లేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏమి చేయలేక పోయింది అన్నారు. చిన్న చితక పార్టీలు, జిల్లా పరిమితమైన పార్టీలతో స్నేహ బంధం ఏసుకొని పరిస్థితి లలో ఉండు అంటే మోడీ ఓడిపోతుండు అన్నారు. ఎన్డీయే ,ఇండియా కూటమిలు రెండు కూడా ఒడిపోతున్నాయి అన్నారు. ఈ రెండు కూటమిలో లేని ప్రాంతీయ పార్టీలే చక్రం తిప్పబోతున్నాయి అన్నారు. మోడీ ,అమిత్ షా మాటలు వారి స్థాయిన్ని దిగదార్చేలా ఉన్నాయి అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పనికి రాడు అన్ని ప్రజలకు అర్థం అయ్యింది అన్నారు. భడే భయ్యా, చోటే భయ్యా ఇద్దరు కలిసిన కేసీఆర్ చిన్న మార్క కూడా చూపలేకపోయారు అన్నారు. చోటే భయ్యా రాష్ట్రంలో అధికారం వచ్చిండు ఆరోపణలు ,అసత్యాలు,తప్ప ఏమీ తేల్చలేకపోయారు అన్నారు. కాంగ్రెస్ కొత్త హామీల సంగతి పక్కన పెట్టిన.. పాత పథకాలను కొనసాగించే పరిస్థితి లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో బోనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కామ మల్లేష్ మాజీ శాసనసభలో పైల శేఖర్ రెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ సందీప్ రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా

**నల్లగొండ జిల్లా**
**ఎస్పి చందనా దీప్తి**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మే 11. (క్విక్ టుడే) :** ఈ నెల 13 పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికలు సజావుగా,ప్రశాంతమైన వాతావరణంలో జరుగుటకు ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవడమైనది అని జిల్లా ఎస్పీ చందనా దీప్తి తెలిపారు.జిల్లాలో శాంతి యుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లా ఎస్పి పర్యవేక్షణలో ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, 9 మంది డిస్పీలు,37 మంది సీఐలు,84 మంది యస్.ఐలతో కలిపి మొత్తం 3000 మంది సిబ్బంది, 7 కంపెనీల కేంద్ర బలగాలు ఏర్పాటు చేయడం జరిగింది.వీటితో పాటు 5 ప్లాటున్ల %యూస్రా% సిబ్బంది,పెట్రోలింగ్ పార్టీలు, క్విక్ రియాక్షన్ టీమ్స్ (%ఖు=ు%), స్ట్రయికింగ్ ఫోర్స్ మరియు స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్ ను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 313 సమస్యత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.ఇక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఇక్కడ కేంద్ర పార మిలటరీ బలగాల ద్వారా పటిష్ఠ భద్రత, ఏర్పాటు చేయడం జరిగింది.ప్రతి పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు తమ ఓటు హక్కును పారదర్శకంగా వినియోగించుకునేలా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకావాలని అన్నారు. శాంతి భద్రతల కి విఘాతం కలిగించే వారి పట్ల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లా వ్యాప్తంగా ఈ సాయంత్రం 5 గంటల నుంచి 144 సెక్షన్ అమలులో ఉన్నందున గుంపులు గుంపులుగా 5 గురు కంటే ఎక్కువ తిరగరాదని అన్నారు.ఓటర్లను ప్రలోబ పెట్టే డబ్బు,మద్యం ఇతర సంబంధిత వస్తువులు ఎవరైనా పంచితే వెంటనే సి.విజిల్ యాప్ లో అప్ లోడ్ చేయుట కానీ డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

PLOTS FOR SALE

JANAGAON TOWN
SRI SAI RAM VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE

INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD, WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# ఆఖరి రోజు కాంగ్రెస్ ముమ్మర ప్రచారం

**నల్లగొండ పట్టణంలోని 21వ వార్డులో భారీ బైక్ ర్యాలీ**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మే 11, ( క్విక్ టుడే ) :** నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ చివరి రోజు శనివారం నల్గొండ పట్టణంలోని వివిధ వార్డులలో పార్టీ శ్రేణులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డుల కౌన్సిలర్లు,వార్డు అధ్యక్షులు ఇంటింటికి తిరిగి ఈనెల 13న జరిగే ఎన్నికలలో రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. 37 వార్డులో వార్డు ఇన్చార్జి నంద్యాల వీర బ్రహ్మానంద రెడ్డి, ఐదో వార్డులో వార్డు కౌన్సిలర్ పున్న గణేష్, వార్డ్ ఇంచార్జ్ నల్లగొండ అశోక్, కంచర్ల ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 21వ వార్డులో కౌన్సిలర్ ఇబ్రహీం ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. 24 వ వార్డులో మాజీ కౌన్సిలర్ దుబ్బ అశోక్ సుందర్, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రూపా, 30 వార్డ్ లో మారగోని నవీన్ గౌడ్, 30వ వార్డులో ఇటికాల శ్రీనివాస్, 18వ వార్డులో కౌన్సిలర్ గడిగ హిమబిందు శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, పదవ వార్డులో ప్రదీప్ నాయక్, 9వ వార్డులో చిన్నాల అలివేలు జానయ్య, పిల్లి రమేష్ యాదవ్ తో పాటు ఆయా వార్డులలో ప్రచారం చేపట్టారు.

# ఘనంగా కొనపురి రాములు 10వ, వర్ధంతి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి మే 11.(క్విక్ టుడే ) :** తెరాస పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొనపురి రాములు 10వ వర్ధంతి సందర్భంగా వలిగొండ మండలం దాసిరెడ్డి గూడెం లోని కోనపురి రాములు స్థూపం దగ్గర వై ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు చల్లా కోటేష్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోనపురి కవిత, సాంబశివుడి కూతురు స్వర్ణలత లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చల్లా కోటేశ్ మాట్లాడుతూ కొనపురి రాములు అజ్ఞాతంలో ఉండి పేద ప్రజల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేశారని, జనజీవంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేస్తున్న క్రమంలో అమరులు కావడం జరిగింది అన్నారు. ఈ ప్రభుత్వమైనా వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొనపురి రాములు కూతురు, కొడుకు, రాములు అభిమానులు, ప్రజాప్రతినిధులు మిర్యాల సైదులు, నారి పరమేష్, నారి నరసింహ, వెంకట్ రెడ్డి, మమత, మంజుల రెడ్డి, సంజీవరెడ్డి, దామోదర్ రెడ్డి, శాంతి కుమార్, మల్లేష్, బాలు, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ రక్షణ కోసం సీపీఎంను గెలిపించండి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మే 11. (క్విక్ టుడే) :** భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి సీపీఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్ .డి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు కే ఓటు వేసి గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీ నారాయణ కోరారు.శనివారం భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ నుగెలిపించాలని కట్టంగూరు మండల కేంద్రంలో ఇంటింటికి ప్రచారం, ఉపాధి హామీ పనుల దగ్గరికి వెళ్లి కార్మికులను కలిసి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేయాలని కోరడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జహంగీర్ ప్రజా ఉద్యమాల నాయకుడు అని, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సీపీఎం పక్షాన 30 సంవత్సరాలుగా అనేక ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర ఉందని, అలాంటి వ్యక్తిని పార్ల మెంటు కు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళీధర్ ,దండెంపల్లి సత్తయ్య, కట్టంగూరు మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, మండల కమిటీ సభ్యులు జాల రమేష్ కట్ట బక్కయ్య, చెరుకు లింగయ్య, యన్నామల్ల ప్రవీణ్, సిద్దు, సరితా, గుండగొని హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీలకు ఓటుతో బుద్ధి చెప్పాలి

**- అరచేతిలో వైకుంఠం చూపి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసింది**

**- ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలే**

**- ఈశ్వరుడికి, కోటిశ్వరుడికి జరిగే పోటీలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి**

**- చెన్నూరు బహిరంగ సభలో ధ్వజమెత్తిన కేటీఆర్**



**చెన్నూర్, మే 11, క్విక్ టుడే న్యూస్ :** అరచేతిలో వైకుంఠం చూపి తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి నేటికీ 150 రోజులు గడుస్తున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధపు పాలనలో ప్రజలకు ఇబ్బందులు తప్ప రాష్ట్రంలో ఒరిగిందేమి లేదని, ఇటు కేంద్రంలో పదేండ్ల బీజేపీ పాలనలో నిత్యవసర వస్తువుల ధరలు పెంచి ప్రజల వద్ద దోచుకొని అదానీ, అంబానీలకు మోడీ పంచిపెట్టాడని, అలాంటి మోసపూరిత కాంగ్రెస్, బీజేపీ పార్టీలపై ప్రజలు తమ ఓటుతో వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దుయ్యబట్టారు. ఈ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే సింగరేణి సంస్థను ప్రైవేట్ పరం చేయడం ఖాయమని, చెన్నూరు పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు మద్దతుగా ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో కేటీఆర్ మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి 12 సీట్లు గెలిస్తే రేవంత్ రెడ్డికి చుక్కలు చూపించి, మళ్ళీ కేసీఆర్ తెలంగాణా రాష్ట్రానికి పూర్వ వైభవం తెచ్చేలా చేస్తారని, పెద్దపల్లిలో ఈశ్వరుడికి, కోటీశ్వరుడికి మధ్య ఈ ఎన్నిక జరుగబోందని, ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించాలని, పేదల కోసం పని చేసే గని కార్మికుడు కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపిస్తే మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అధికారంలో లేకపోగా అతని హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేసి చెన్నూరు నియోజకవర్గానికి ఈశ్వరన్న అండగా ఉండి గడ్డం కుటుంబ పాలనకు చరమగీతం పాడతారని కేటీఆర్ పేర్కొన్నారు.



**ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తా**

**- కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి**

ఉద్యమంలో పని చేసిన అనుభవంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తనపై ఎంతో నమ్మకంతో తనకు పోటీ చేసే అవకాశం కల్పించారని, తనను ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి, పేద ప్రజలకు కార్మిక సోదరులకు అండగా నిలిచి, నియోజకవర్గ అభివృద్ధి చేస్తానని కొప్పుల ఈశ్వర్ సభాముఖంగా ప్రజలకు హామీ ఇచ్చారు.



**దళితుడి ఇంట్లో భోజనం చేసిన కేటీఆర్**

చెన్నూరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేయబడిన ప్రజా ఆశీర్వాద సభ అనంతరం ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. పెద్దపల్లి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు మద్దతుగా వచ్చిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎనగందుల ప్రశాంత్ అనే దళిత కార్యకర్త ఇంట్లో మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, నడిపెల్లి దివాకర్ రావులతో కలిసి కటిక నేలపై కూర్చుని భోజనం చేశారు. దళిత కార్యకర్త ఇంటికి మాజీ మంత్రి రాకతో ఆ ఇంట్లోనే కాకుండా వాడలో పండగ వాతావరణం నెలకొనగా, దళితులకు అండగా ఉంటానని కేటీఆర్ హామీ ఇచ్చారు.

# యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం

**చెన్నూర్ ,మే 11.క్విక్ టుడే న్యూస్ :** చెన్నూర్ మండల కేంద్రం లో బొమ్మ వాడా లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన యూత్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ప్రసిడెంట్ బుర్ర క్రిష్ణ గౌడ్ ప్రచారం లో వారు మాటడుతూపెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీక్రిష్ణ ను గెలిపించాలని. ఇది ప్రజలకోసం ఏర్పడిన ప్రజా ప్రభుత్వం,బిఆర్ఎస్, బీజేపీ ప్రజలను కాల్చుకుతినే పార్టీలు ఇందులో బీజేపీ అంటే హామీలను తుంగలో తొక్కి, అన్ని రంగాల్లో అన్ని వర్గాలను దెబ్బతీసి భారతదేశ సంపదలను అదాని అంబానీలకు దోషి పెట్టడమే బీజేపీ నరేంద్ర మోడీ లక్ష్యం.అని




అన్నారు. సమానత్వం, లౌకికత్వం, ప్రేమ, సోదరభావాలను మనస్సులో నింపి, అభివృద్ధితో పాటు సంక్షేమం అందించే కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయాలి.దేశం లో రాహూల్ గాంధీ ని ప్రధానమంత్రి చేయాలి.పదేండ్లలో బిఆర్ఎస్ చేసిన అరాచకాలకి ఒకసారి ఓట్లు అడుగుతే ఓడగొట్టి ఇంట్లో కూర్చోబెట్టారు.మళ్లీ ఇప్పుడు ఓట్ల కోసం బయటకొస్తె తెలంగాణ ప్రజలు ఓటుతో జవాబు చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.బిఆర్ఎస్ చేసిన దోపిడీ, దొంగ హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను నట్టేట ముంచి తెలంగాణ ద్రోహి కేసీఆర్ అరాచకం తెలంగాణా సమాజం ఇంకా మర్చిపోలేదు.కాబట్టి దయచేసి మే 13 న జరిగే ఎన్నికలో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీక్రిష్ణ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని. వారు ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో తిరుపతి, బొందయ్య,రోహన్ రెడ్డి,రాజేష్,మల్లగౌడ్ ,శేఖర్,రవీందర్ రెడ్డి,రాజేందర్,రాజిరెడ్డి,కార్యకర్తలు మరియు తదితరులు పాలుగోన్నారు.

# ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

**నేషనలిస్ట్ స్టూడెంట్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పూరెళ్ల నితీష్**



**చెన్నూర్, మే 11. క్విక్ టుడే న్యూస్ :** మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలకి విరుద్ధంగా వ్యవహారిస్తూ అడ్మిషన్స్ చేస్తున్న ఇంటర్మీడియట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నేషనలిస్ట్ స్టూడెంట్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పూరెళ్ల నితీష్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని ఇంటర్మీడియట్ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారిస్తూ అడ్మిషన్ల కోసం విద్యార్థుల ఇళ్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ. విద్యార్థుల తల్లిదండ్రులకు మాయ మాటలు చెబుతూ అడ్మిషన్లు చేపడుతున్నారని.అడ్మిషన్ల సమయంలో చెప్పిన ఫీజులకి తర్వాత వసూలు చేసే ఫీజులకి పొంతన ఉండడం లేదని అన్నారు.అదే విద్యార్థులు టీసీల విషయంలో అధిక ఫీజులు కట్టలేక ఇబ్బందులు పడుతున్న సందర్భాలు కోకొల్లలు అని.ఇంత జరుగుతున్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి మాత్రం మౌనంగా ఉండడం మాత్రం శోచనీయం.ఇప్పటికైనా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి స్పందించి తప్పుడు ప్రకటనల ద్వారా మోసపూరిత హామీల ద్వారా అడ్మిషన్ల కోసం తిరుగుతున్న ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకొని విద్యార్థులు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నేషనలిస్ట్ స్టూడెంట్ కాంగ్రెస్ పక్షాన డిమాండ్ చేస్తునమాని వారు అన్నారు.

# గడ్డం వంశీ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాడి రాజేందర్**

**చెన్నూర్, మే 11. క్విక్ టుడే న్యూస్ :** చెన్నూర్ నియోజకవర్గ శాసన సభ్యులు గౌరవ వివేక్ వెంకట స్వామి ఆదేశాలమేరకు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ రోజు వెంకంపేట్ గ్రామంలో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న యువ నాయకుడు గడ్డం వంశీ క్రిష్ణ ని ఆశీర్వదించి చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటితో గెలిపించాలని గడప గడపకు ప్రచారంచేశారు.ఈ సందర్భంగా చెన్నూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాడి రాజేందర్



మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు, సబ్సిడీ వంట గ్యాస్ తదితరవి అమలు చేసిందన్నారు.త్వరలో ఇందిరమ్మ ఇళ్ళు,అర్హులకు రేషన్ కార్డులు,రైతు రుణమాపి తదితర పథకాలు అమలు చేస్తోందన్నారు.ఆగస్టు 15వ తేదీన రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని,కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఉపాధి హామీ పనిదినాల పెంపుతో పాటు వేతనాల పెంపుదల చేస్తుందని అన్నారు.మే 13 జరిగే ఎలక్షన్స్ లో చేతి గుర్తుకు ఓటు వేసి గడ్డం వంశీ కృష్ణ గారిని అత్యధిక మెజారిటీ గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కేశవ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ బొందయ్య,రాజిరెడ్డి,రామిరెడ్డి,శేఖర్ రెడ్డి,పున్నం రెడ్డి,దుర్గం రాజబాపు,కిరణ్ రెడ్డి,సతీష్ రెడ్డి,సంపత్ రెడ్డి,బాణయ్య, రాజసమ్మయ్య,జాడి సమ్మయ్య,రాజేష్,ముకుంద్ రెడ్డి,దుర్గం రవి,బాల్నే రాజు,మోతె రాజు,రాజ సమ్మయ్య, బాల్నే నరేష్,లచ్చి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శానంపూడి సైదిరెడ్డిని భారీ మెజార్టీ గెలిపించాలి

నల్లగొండ జిల్లా ప్రతినిధి, మే 11, (క్విక్ టుడే) : నల్లగొండ పార్లమెంటు ఎన్నికల్లో శానంపూడి సైదిరెడ్డి కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని మండల ఉపాధ్యక్షుడు కొత్తపల్లి





వెంకటేష్ కోరారు.శనివారం పార్లమెంట్ ఎన్నికల ప్రచార ంలో భాగంగా నల్గొండ మండలం దొనకల్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు యాస నర్సిరెడ్డి వీరమల్ల చిన్నస్వామి గౌడ్ యాస సురేందర్ రెడ్డి నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**సర్వారం గ్రామంలో ...** సర్వారం గ్రామంలో బూతు నెంబర్ 255, 256 లలో భారతీయ జనతా పార్టీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి భారీ మెజారిటీ కొరకై గడపగడప ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా తిప్పర్తి ఓ బి సి మోర్చా మండల అధ్యక్షుడు మరి సతీష్ యాదవ్,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు పాపగంటి సతీష్, బూత్ కమిటీ అధ్యక్షులు,గంట శివ యాదవ్,పాప కంటి సంతోష్,ఏర్పుల సురేష్ కుమార్ యాదవ్,కన్నెబోయిన రమేష్ యాదవ్, ఎమ్మార్పీఎస్ తిప్పర్తి మండల అధ్యక్షుడు దార మల్ల సాయికుమార్,,రోహిత్,శివ,సంపత్,ఈశ్వర్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన సిపిఎం నాయకులు



**భద్రాచలం మే 11,క్విక్ టుడే న్యూస్ :** భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు అధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పోదెం వీరయ్య సమక్షంలో సిపిఎం పార్టీ భద్రాచలం మాజీ పట్టణ కార్యదర్శి భీమవరపు వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ, సిపిఎం టౌన్ కమిటీ సభ్యులు చేగొండి శ్రీనివాస్ శాఖ కార్యదర్శి , జిల్లా కేవీపీఎస్ సభ్యులు తంబళ్ళ కృష్ణార్జున రావు , సభ్యులు తమరపల్లి చక్రపాణి , వెక్కటి శ్రీనివాస్ రావులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని క్యాంప్ ఆఫీస్ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీలో చేరిన వారికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పోదెం వీరయ్య పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# నేటినుండి మద్యం దుకాణాలు బంద్

**వరంగల్ :** ఎన్నికల నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రశాంతమంతమైన వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేందుకు 48 గంటల పాటు మద్యం దుకాణాలు మూసివేయాల్సిందిగా, వరంగల్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు వరంగల్ ఏసీపీ నందిరామ్ నాయక్ తెలిపారు.ఈ నెల 11 సాయంత్రం 5 గంటల నుంచి 13 సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూసి వేయాల్సిందిగా, ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.

# వేయిస్తంభాల ఆలయం వరకు నిర్వహించిన బైక్ ర్యాలీ










**వరంగల్ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు,హన్మకొండ జిల్లా డీసీసీ అధ్యక్షులు గౌ"శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారి పిలుపు మేరకు వారి ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి శ్రీ కడియం కావ్య గారిని గెలిపించాలని లక్ష్యంతో కాజీపేట జంక్షన్ నుండి వేయిస్తంభాల ఆలయం వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొని అనంతరం హన్మకొండ కాంగ్రెస్ భవన్ లో నిర్వహించిన పత్రిక సమావేశంలో పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొడిపాక గణేష్ కుమార్

# మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి





**వరంగల్,11 మే 2024:** ఈనెల 13వ తేదీన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని ఎన్ఐసీ హాల్ లో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు మూడవ మరియు తుది ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా ఎన్నికల పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్ లను కేటాయించినట్లురిటర్నింగ్ అధికారి, వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ సమక్షంలో వరంగల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య ఎన్నికల సిబ్బంది కేటాయింపునకు సంబంధించిన మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వర్తించే ఎన్నికల సిబ్బంది జాబితాను ఈ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఆయా జిల్లాల కలెక్టర్లు అందజేశారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో హనుమకొండ, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు సిక్తా పట్నాయక్, రిజ్వాన్ భాషా షేక్, భవేష్ మిశ్ర, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, డి ఆర్ ఓ శ్రీనివాస్, ఇతర అధికారులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మిట్ట గూడెం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్వప్నకుమారిని సస్పెండ్ చేయాలి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**పిడిఎస్ జిల్లా కార్యదర్శి కంపాటి పృథ్వీ**





**పినపాక మే 11, క్విక్ టు డే న్యూస్ :** విద్యార్థులకు భోజనం నాణ్యతతో పెట్టకుండా అన్నంలో పురుగులు వచ్చిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మణుగూరు మండలానికి చెందిన మెట్టగూడెం గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్వప్నకుమారిని వెంటనే సస్పెండ్ చేయాలని పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ జిల్లా నాయకులు మునిగేలా శివ ప్రశాంత్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కళాశాల విద్యార్థులు నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని,పి డి యస్ యూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు నెలలుగా విద్యార్థులకు సరైన భోజనం అందించకుండా విద్యార్థులకు రావాల్సిన సీజనల్ ఫ్రూట్స్,బిస్కెట్స్, ఎగ్స్, విద్యార్థులకు ఇవ్వకుండా మాయం చేస్తూ అడిగిన విద్యార్థులను కక్షపూరితంగా టార్గెట్ చేసి బెదిరింపులకు గురి చేయడం ప్రిన్సిపాల్ స్వప్న కుమారి నైజముగా మారిందని అన్నారు. కళాశాల సిబ్బందితో విద్యార్థులపై ఒత్తిడి చేపించి విద్యార్థుల కు టీసీలు ఇచ్చి ఇంటికి పంపించే విధంగా గిరిజన విద్యార్థుల పట్ల ప్రిన్సిపాల్ కక్షపూరితంగా వ్యవహరించడం బాధాకరమని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ కళాశాలకు రెగ్యులర్ గా హాజరు కాకపోవడమే కాకుండా ఫుడ్ ఇంచార్జీ లను నియమించి వారి పని విధానం లో పరిశీలన లేకపోవడం వలన విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందకపోవడం వలన తీవ్రమైన ఎండల సమయంలో విద్యార్థులకు కడుపునొప్పి, విరోచనాలు కావడం వలన విద్యార్థులు డిగ్రీ పరీక్షలు సరిగా రాయలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రిన్సిపాల్ సరైన అడ్మినిస్ట్రేషన్ లేకపోవడంతో సీనియర్ విద్యార్థులు కొంతమంది జూనియర్ విద్యార్థులపై ర్యాగింగ్ కు పాల్పడడం సీనియర్ విద్యార్థులకు ప్రిన్సిపాల్ మద్దతు పలుకుతూ వారిని రెచ్చకొడుతూ ప్రోత్సహించడంతో విద్యార్థుల మధ్య రెండు బృందాలుగా ఏర్పడి కళాశాలలో ఘర్షణ వాతావరణం చోటు చేసుకున్నాయి అని తెలిపారు. ఇప్పటికైనా పై అధికారులు కళాశాలపై జరుగుతున్న పరిణామాల పట్ల పరిశీలన చేసి కళాశాల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేసి, వివాదానికి పాల్పడుతున్న కొంతమంది అధ్యాపకులను సైతం కళాశాల నుండి మార్చి విద్యార్థులకు రక్షణ కల్పించాలని జిల్లా కార్యదర్శి కంపాటి పృథ్వి, మునిగేల శివప్రసాద్ డిమాండ్ చేశారు.

# బలరాం నాయక్ గెలుపు కోసం విస్తృత ప్రచారం

**తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో కన్వీనర్ అచ్చా నవీన్**





**పినపాక మే 11, క్విక్ టు డే న్యూస్ :** పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథం సూచనలతో పినపాక మండలం గోపాలరావుపేట గ్రామంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా రాష్ట్ర కో కన్వీనర్ అచ్చ నవీన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి.పో రిక బలరాం నాయక్ గెలుపు కొరకు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. రాహుల్ గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబం అని, ప్రధాని అయ్యే అవకాశం ఉన్న కూడా ప్రధానమంత్రి పదవిని తృణపాయంగా వదిలిపెట్టిన నిరాడంబరుడు అని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం, రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్యం, ప్రతి నియోజకవర్గానికి మొదట విడతగా 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని, అలాగే ఆగస్టు 15 వరకు 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తారని తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి పోరిక బలరాంనాయక్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**మణుగూరులో బైక్ ర్యాలీ..**

మణుగూరు మండలంలోని రామానుజవరం గ్రామపంచాయతీకి చెందిన 81 82 పోలింగ్ బూతులలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఆవుల సర్వేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీ మహబూ బాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ బైకు ర్యాలీతో ప్రచారం నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు రామానుజవర ఎస్సీ కాలనీ అలాగే 81, 82 ఎస్సీ కాలనీలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవుల సర్వేశ్వరరావు మాట్లాడుతూ.. పినపాక నియోజకవర్గంలో బలరాం నాయక్ వేలకోట్లతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, ముఖ్యంగా మణుగూరు పట్టణంలోని ప్రధాన రోడ్లు డ్రైనేజీలు కాలేజ్ భవనాలు ఎన్నో నిర్మించారని తెలిపారు. మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్న మాజీ కేంద్రమంత్రి మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ హస్తం గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధం

**స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి**
**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తో కలసి పాత్రికేయుల సమావేశం నిర్వహించిన వరంగల్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య.**







**వరంగల్, 11 మే 2024**

పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పేర్కొన్నారు.శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తో కలసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వరంగల్ పార్లమెంట్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల పోలింగ్ నిర్వహణపై తీసుకుంటున్న చర్యలు, ఓటర్స్ వివరాలు, పోలింగ్ స్టేషన్స్ లొకేషన్స్, ఓటర్ గుర్తింపు కార్డులు, పంపిణీ, ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్స్, %జుజఎ% కమిషనింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాలు, పి ఓ, ఓ పి ఓ, వివరాలు, ఫిర్యాదులు, ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్, హోమ్ వోటింగ్ నిర్వహణ,సర్వీస్ ఓటర్స్, వీడియో కెమెరా వెబ్ కాస్టింగ్, సిసి టీవీ, డిస్ట్రిబ్యూటింగ్ రిసెప్షన్, కౌంటింగ్ సెంటర్స్, పోలింగ్ నిర్వహణ ప్రదేశాలకు 144 సెక్షన్ అమలు తదితర అంశాల పూర్తి సమాచారాన్ని రిటర్నింగ్ అధికారి ప్రావీణ్య వివరించారు.శనివారం సాయంత్రం 5 గంటలకు నుండి ఎన్నికల ప్రచారం ముగిసిందని తెలిపారు. ఇక ఎలాంటి ప్రచారానికి తావులేదని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు ఎటువంటి సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. 'స్థానికేతరులు పార్లమెంట్ నియోజకవర్గాలను వదిలి వెళ్లాలని, సోషల్ మీడియాలోనూ ప్రచారం నిషిద్ధం. టీవీలు, రేడియోలు, కేబుల్ నెట్‌వర్క్‌ల్లో ప్రచారం నిషిద్ధం. అనుమతి పొందిన ప్రకటనలకు ప్రింట్ మీడియాలో అవకాశం ఉందని, ప్రచారానికి సంబంధించి ఎలాంటి ప్రదర్శనలు చేయరాదని, పోలింగ్ ముగిసిన అరగంట తర్వాత వరకు ఎగ్జిట్ పోల్స్ నిషేధం. ఓటరు స్లిప్పుల్లో పార్టీల గుర్తులు, అభ్యర్థుల పేర్లు ఉండకూడదన్నారు. పోలింగ్ స్టేషన్లలో మొబైల్ అనుమతి లేదని కలెక్టర్ వెల్లడించారుఎన్నికల పోలింగ్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత చర్యలు చేపట్టామని అన్నారు.ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరు తన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించి ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని అన్నారు.ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు.పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని. 18 ఏళ్లు దాటిన వారు ఓటు హక్కు పొందాలని, దానిని వినియోగించుకోవాలని సూచిస్తూ జిల్లావ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. దివ్యాంగులు, వృద్ధులు, మహిళల కోసం పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, దినికితోడుగా ప్రతి అసంబ్లీ సెగ్మెంట్లో దివ్యంగ, మహిళ, మోడల్ పోలింగ్ కేంద్రాలకు ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటికే హోం ఓటింగ్ ప్రక్రియను కూడా పూర్తి చేశారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన జరగకుండా వచ్చే 48 గంటలు ఎఫ్ఎస్ టి , ఎస్ ఎస్ టి బృందాలతో అను నిత్యం పర్యవేక్షించడం తో పాటు ప్రతి మండలానికి ఒక క్విక్ రెస్పాన్స్ టీం లను నియమించడం జరిగిందన్నారు.ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ చేయుటలో భాగంగా ఇప్పటివరకు 98.29% ఓటర్స్ కు అందించామన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటరు తన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించడం కొరకు కావలసిన 12 గుర్తింపు కార్డులు గురించి తెలియజేశారు.ఈ నెల 13 జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బంది ఈ నెల 12న సాయంత్రానికే వారికి కేటాయించిన కేంద్రాలకు చేరుకునేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. 2126 మంది పీవోలు, 2126 మంది ఏపీవోలు, 4342 మంది ఓపీవోలకు ఇప్పటికే శిక్షణ పూర్తి చేసుకొని సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పోలీసులు కూడా ఎన్నికల విధులకు రెడీగా ఉన్నారని. పోలింగ్ నిర్వహణ సజావుగా జరిగేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించామని, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఏఆర్వోలు తమ వద్దకు చేరిన ఈవీఎంలను స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచారని చెప్పారు.

వరంగల్ పశ్చిమ, పరకాల, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాలకు సంబంధించినవి ఏనుమాముల మార్కెట్ యార్డులో,స్టేషన్గన్పూర్, పాలకుర్తి భూపాలపల్లి, అసెంబ్లీ సెంటిమెంట్లకు సంబంధించినవి ఆయా సెగ్మెంట్ల డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్ల నుండి, ప్రణాళిక బద్ధంగా 12న మధ్యాహ్నం నుండి ఆయా పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేలా పక్క చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఏడు సెగ్మెంట్లలో పోలింగ్ అనంతరం ఏడు సెగ్మెంట్లలోని ఈవీఎంలను ఏనుమాములలో గోడౌన్ లలో భద్రపరచడం జరుగుతుందని, ఈనెల 14వ తేదీన ఉదయం సాధారణ ఎన్నికల పరిశీలకుల సమక్షంలో స్క్రిటిని చేయడం జరుగుతుందని, ఈనెల 14 నుండి గోడౌన్ నెంబర్ 18లో స్ట్రాంగ్ రూమును పోటీలో ఉన్న అభ్యర్థులు పరిశీలించుకోవచ్చని అన్నారు.ఏనుమాముల మార్కెట్ యార్డ్ గోడౌన్ లో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పార్లమెంట్ నియోజకవర్గంలో ని 7 అసంబ్లీ సెగ్మెంట్ల ఓట్ల లెక్కింపు కేంద్రాలను పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు.

కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించడానికి గల నిబంధనలు, కౌంటింగ్ ఏజెంట్ల నియామక నిబంధనలను,, ఏఆర్ ఓల బాధ్యతలు, మీడియా సెంటర్ ఏర్పాట్లు, సిసి కెమెరాల ఏర్పాటు,%వజఎ% లను భద్రపరిచే స్ట్రాంగ్ రూం ఏర్పాట్లు , భద్రత చర్యలు, విడియో గ్రఫీ, ఫైర్ సేఫ్టీ చర్యలు, తదితర విషయాల పై కలెక్టర్ వివరించారుఓట్ల లెక్కింపు విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు ఇస్తున్నట్లు, కౌంటింగ్ రూమ్, స్ట్రాంగ్ రూముల వద్ద ఎలా ఉండాలి, సీసీ కెమెరాలు ఏర్పాటు, వీడియోగ్రఫీ చేయడం, పటిష్ట భద్రత చర్యలు, తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశామన్నారు

ఈ సమావేశంలో డి ఆర్ ఓ శ్రీనివాస్, డిపిఆర్ ఓ ఆయుబ్ అలీ, ఎన్నికల పర్యవేక్షకులు విశ్వ నారాయణ,ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## ప్రచారం ముగియడంతో 144 సెక్షన్ అమలు

పాల్గొంటున్నారని వివరించారు. వచ్చే 48 గంటల పాటు వచ్చే ఫిర్యాదులపై 100 నిమిషాల్లో చర్యలు తీసుకుంటామని వివరించారు. బల్క్ మెసేజ్‌లు సాయంత్రం 6 గంటల నుంచి ఆపాలని తెల్పి చెప్పారు. లక్ష 88 వేల పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఇప్పటి వరకు పోల్ అయ్యాయని తెల్పి చెప్పారు. 21 వేల 680 మంది ఓటర్లు హోం ఓటింగ్ వేసుకున్నారని వికాస్ రాజ్ తెలిపారు. 328 పోలింగ్ కేంద్రాలను ఏజెన్సీ ఏరియాల్లో ఏర్పాటు చేశామని వెల్లడించారు. మూడు పోలింగ్ కేంద్రంలో అత్యల్ప ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇక పోలింగ్‌కి ఒక్క రోజు మాత్రమే సమయం ఉంది. ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇప్పటి వరకు 400 కోట్లకు పైగా విలువగల డబ్బు, మద్యం, వస్తువులను సీజ్ చేసింది. ఎన్నికల నిఘా, భద్రత కోసం రాష్ట్ర పోలీసులతో పాటు, 175 కంపెనీల కేంద్ర భద్రతా బలగాలతో నిఘా పెట్టింది. ఎన్నికల విధుల్లో 2.80 లక్షల మంది ఉద్యోగులు పాల్గొననున్నారు. ఈనెల 13న తెలంగాణలో జరిగే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి రాష్ట్రంలో అన్ని ఏర్పాట్లు చేసింది ఎన్నికల కమిషన్. రాష్ట్రంలో మొత్తం 3.32 కోట్ల మంది ఓటర్లు ఉండగా. ఇందులో సగానికి పైగా మహిళా ఓటర్లే ఉన్నారు. 17 పార్లమెంట్ నియోజకవర్గాలకుగాను 13 నియోజక వర్గాల్లో మహిళ ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 35 వేల 809 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ స్టేషన్లలో ఎండలను దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేయాలని సూచించింది ఎన్నికల సంఘం. 9,900 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించిన ఎన్నికల సంఘం, అలాంటి ఏరియాల్లో ప్రత్యేక బలగాలతో నిఘా పెట్టేలా ప్లాన్ చేసింది. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 వరకు పోలింగ్ జరుగనుంది. రాష్ట్రంలో 13 అసెంబ్లీ నియోజకవర్గాలను నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించిన ఎన్నికల సంఘం.. అలాంటి ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ జరగాలని నిర్ణయించింది. రాష్ట్ర పోలీసులతో పాటు ఎన్నికల విధుల్లో భాగంగా కేంద్రం నుండి 175 కంపెనీలు విధుల్లో ఉండనున్నాయి. ఎన్నికల విధుల్లో 2.80 లక్షల మంది ఉద్యోగులు విధులు నిర్వర్తించనున్నారు. ఎన్నికల్లో వ్యయ పరిశీలకులుగా 14 మందిని నియమించారు. జనరల్ పరిశీలకులుగా 17 మందిని నియమించారు. ఇక హోమ్ ఓటింగ్ కోసం 23,247 మంది ఓటర్లు దరఖాస్తు చేసుకొగా. ఇందులో 21,651 మంది ఓటు వేశారు. ఇక ఇవాళ్టి వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా లక్ష 80 వేలకు పైగా ఓటు హక్కు వినియోగించు కున్నారు. ఎన్నికల్లో టెక్నాలజీని కూడా ఈసారి బాగానే వినియోగిస్తున్నారు. సువిధ, సి విజిల్ యాప్‌లతో పాటు 1950 కాల్ సెంటర్ అందుబాటులో ఉంచారు. నేటితో ప్రచారానికి గడువు ముగుస్తుంది. మిగిలే ఒక్క రోజు చాలా కీలకం కావడంతో అధికారులను ఎన్నికల సంఘం మరింత అప్రమత్తం చేసింది.

## పార్లమెంట్ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు

ఉంటారని చెప్పారు. అక్రమ మద్యం రవాణాను నిరోధించడానికి ప్రత్యేకంగా మొబైల్ టీమ్ లను ఏర్పాటు చేశామన్నారు డీజీపీ రవిగుప్తా. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చాక జరిపిన తనిఖీల్లో 184 కోట్ల విలువైన నగదు మద్యం డ్రగ్స్ పట్టుబడ్డాయన్నారు. ఎన్నికల పక్రియకు ఆటంకం కలిగిస్తే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఎన్నికల పర్యవేక్షణ కొరకు డీజీపీ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. చివరి ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌కు చేరేంతవరకు ఈ కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని అన్నారు.
శనివారం డీజీపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ రవిగుప్తా మీడియాతో మాట్లాడుతూ... మద్యం అక్రమ రవాణాను నిరోధించడానికి ప్రత్యేకంగా మొబైల్ టీమ్‌లను ఏర్పాటు చేశామని వివరించారు. మార్చి 16న మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చాక జరిపిన తనిఖీల్లో రూ. 184 కోట్ల విలువైన నగదు, మద్యం, డ్రగ్స్ పట్టుబడ్డాయన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు వీలుగా 34,526 మందిని బైండోవర్ చేశామని అన్నారు. పోలింగ్ పక్రియకు ఆటంకం కలిగిస్తే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎన్నికల పర్యవేక్షణ కొరకు డీజీపీ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. చివరి ఈవీఎం స్టాం÷-రగ్ రూముకు చేరేంతవరకు ఈ కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని డీజీపీ రవిగుప్తాపేర్కొన్నారు.

## రాజ్యాంగాన్ని మార్చడమే బిజెపి లక్ష్యం

పటాన్ చెరు ఒక మినీ ఇండియా అని అన్నారు. అన్ని కులాలు,మతాలకు అతీతంగా దేశానికే ఉత్పత్తిని అందిస్తోంది పారిశ్రామిక వాడ. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో మిషన్ భగీరథ నీళ్లు కూడా రాలేదన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్ రామిరెడ్డి వేలాద మంది రైతులను మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్‌లో నిండా ముంచిన దుర్మార్గుడని మండిపడ్డారు. ఎమ్మెల్సీగా ఉంటూనే కేసీఆర్ మళ్లీ ఎంపీగా కొట్లాడటం విడ్డూరమన్నారు. వందల కోట్ల రూపాయలు కేసీఆర్‌కు, హరీశ్ కు ఇచ్చి పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. బీజేపీ తెలంగాణకు ఇచ్చేందేమీ లేదన్నారు. బయ్యారం ఉక్కు కర్మాగారం, వరంగల్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ..ఇవేవీ తెలంగాణకు ఇవ్వలేదన్నారు. గాడిద గుడ్డు ఇచ్చిన బీజేపీకి ఎందుకు ఓటెయ్యాలని ప్రశ్నించారు. బీజేపీ హిందూ,ముస్లీం ఓట్లను చీల్చి రక్తంలో ఓట్లు దండుకుంటున్నారని ఆరోపించారు. శాంతి భద్రతలు అదుపులో ఉన్నప్పుడే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయన్నారు. మెదక్ అభివృద్ధి జరగాలంటే పెట్టుబడులు రావాలన్నారు. నీలం మధును మెదక్ నుంచి లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. బడుగు బలహీన వర్గాల గొంతుకును పార్లమెంట్ కు పంపించాలని పిలుపు నిచ్చారు.

## కాంగ్రెస్ మూల్యం చెల్లించుకోబోతోంది

కుర్చీలు దర్శన మిచ్చాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఉన్న చొరవ ఇప్పుడు కనించలేదు. రాష్ట్రం దివాలా తీసిందనే వ్యాఖ్యలు ఏ ముఖ్యమంత్రి చేయడు. అది రాష్ట్రానికి దీర్ఘకాలికంగా ప్రయోజనాలు దెబ్బతీస్తుందని భారాస అధినేత కేసీఆర్ ధ్వజమెత్తారు. అందుకే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు కాటేయబోతున్నారని కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీని కాటేయడం ఖాయం.. అందులో ఎలాంటి అనుమానం లేదు.. ప్రజలు కూడా తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేసీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో కేసీఆర్ మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 17 రోజుల బస్సు యాత్ర చేపట్టాను. ఆ తర్వాత జనం నుంచి వచ్చిన స్పందనలు, మధ్యాహ్నం సమయంలో జనం ఇచ్చిన సమాచారం ద్వారా తెలుస్తున్నది ఏందంటే ఈ ఎన్నికల్లో రెండు జాతీయ పార్టీలను మించి ఎక్కువ స్థానాల్లో బీఆర్ఎస్ అద్భుతంగా గెలవబోతుంది. ఇందులో సందేహం లేదు. ఈ రెండు ప్రభుత్వాల ఆచరణ, అవలంబించిన తప్పుడు విధానాలు ప్రజల్లోకి వెళ్లాయి. వాటిని మేం చెప్పగలిగాం. దాని ఫలితమే బీఆర్ఎస్ అద్భుతమైన విజయం సాధించబోతుంది అని కేసీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన అర్భక ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఈ ప్రభుత్వం చాలా తప్పులు చేసింది. ఎప్పుడు కానీ ఇంతకుముందు ఉన్న ప్రభుత్వం మారి వేరే ప్రభుత్వం కొలువు దీరినప్పుడు గత ప్రభుత్వం ఏ విధానాలో అవలంబించిందో అంతర్గ సమీక్షలు చేసి మెరుగైన పనితనం చూపించాలి. ఇది సహజంగా కనిపించేదే. భిన్నంగా అసహజమైన పద్ధతుల్లో ఒక పాలసీ లేకుండా, రైతులు, ఇండస్ట్రీ, పవర్, ఇరిగేషన్ సెక్టార్‌ను పక్కన పెట్టి అమూల్యమైన సమయాన్ని చిల్లర రాజకీయాల కోసం వేస్ట్ చేశారు. శాసనసభలో కూడా చిలిపి ప్రయత్నాలు చేశారని అన్నారు. ప్రజలు చాలా ఆగ్రహంతో ఉన్నారు. ఆ ఆగ్రహంతో పార్టీని ముంచేయడం ఖాయం అని కేసీఆర్ అన్నారు. స్వర్గీయ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి మీద కోపంతో తమ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ, ఫీజు రియింబర్స్‌మెంట్ ఆపలేదు కదా..? ఆ రెండు పథకాలకు అదనపు నిధులు కేటాయించి ముందుకు తీసుకెళ్లామని కేసీఆర్ తెలిపారు. ఈ రెండు పథకాల వల్ల ఎంతో మందికి లబ్ధి చేకూరిందని కేసీఆర్ స్పష్టం చేశారు. పెట్టుబడులు ఆశించే దృష్ట్యా రాష్ట్రం బాగుందని చెప్పాలి. నేను సీఎం అయ్యాక తెలంగాణ ధనిక రాష్ట్రం అని చెప్పి నిరూపించాను. ధనిక రాష్ట్రమని చెబుతూ ఆ దిశగా పయనిస్తూ అద్భుత విజయం సాధించాను. శాసనసభలో శ్వేతపత్రాలతో తప్పుడు అంకెలు, లెక్కలతో కాలయాపన చేసి భంగపడ్డారు. ఈ ప్రభుత్వం ఏర్పడక ముందు అనేక వ్యవస్థలు చాలా చక్కగా పని చేశాయని కేసీఆర్ పేర్కొన్నారు.నేను సీఎం అయ్యాక హెల్త్ డిపార్ట్‌మెంట్ రివ్యూ చేశాం. ఆరోగ్య శ్రీ వివరాలు చెప్పారు. ఇది రాజవేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ప్రారంభించింది. ప్రజలకు ఉపయోగం ఉందని చెప్పారు. దీన్ని ఇంప్రూవ్ చేయాలంటే ఎంత మనీ అవసరమో తీసుకుని పేరును కూడా మార్చొద్దు అని చెప్పాను. విద్యాశాఖ రివ్యూలో కూడా రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ఫీజు రియింబర్స్‌మెంట్ గురించి చెప్పారు. మంచి కార్యక్రమం కానీ అవకతవకలు ఉన్నాయన్నారు. వాటిని సరిద్దిద్దాలని చెప్పాను. పథకాన్ని నిలపొద్దు.. అడిషనల్ మనీ తీసుకోవాలని చెప్పాను. ఏ ప్రభుత్వం పెట్టిన కార్యక్రమం కార్యక్రమమే.

## ముగిసిన నాలుగోదశ ఎన్నికల ప్రచారం

జగన్, చంద్రబాబు., పవన్ కళ్యాణ్‌లు కూడా ప్రచారంలో దూసుకుపోయారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా మూడు దశల్లో 285 లోక్‌సభ సెగ్మెంట్లలో పోలింగ్ పూర్తయ్యింది. మే13 సోమవారం రోజున నాలుగో విడతలో 10 రాష్ట్రాల్లోని 96 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. అలాగే ఎపిలో అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగనున్నాయి. మొత్తం 175 స్థానాలకు పోలింగ్ జరగనుంది. జూన్ 1న సాయంత్రం 6 గంటల 30 నిమిషాల వరకు ఎగ్జిట్ పోల్స్ పై ఈసీ నిషేదం విధించింది. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లో వైన్ షాపులు బంద్ అయ్యాయి. లోక్ సభ ఎన్నికల క్రమంలో శనివారం సాయంత్రం 6 గంటల నుంచి మద్యం దుకాణాలు బంద్ అయ్యాయి. పోలింగ్ జరిగే మే 13వ తేదీ సాయంత్రం వరకు ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయి. కల్లు కంపౌండ్‌లు కూడా ఓపెన్ కావు. పోలింగ్ ముగిసిన తర్వాత తిరిగి ఓపెన్ అవుతాయి. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు పటిష్టమైన చర్యలు చేపట్టారు. ఈసీ ఆదేశాలను ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. ఇక తెలంగాణ నుంచి లోక్ సభ ఎన్నికల్లో మొత్తం 525 మంది పోటీ చేస్తున్నారు. అత్యధికంగా సికింద్రాబాద్ లో 45 మంది, ఆదిలాబాద్ లో అత్యల్పంగా 12 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇక ఏపీ విషయానికి వస్తే .. 25 లోక్‌సభ స్థానాలకు 454 మంది తలపడుతుంటే 175 అసెంబ్లీ స్థానాలకు 2387మంది పోటీలో నిలిచారు. ఈ క్రమంలో
తెలుగు రాష్ట్రాల్లోలోక్‌సభ ఎన్నికల ప్రచారానికి శనివారం సాయంత్రం తెరపడింది. సార్వత్రిక ఎన్నికల నాలుగో దశలో భాగంగా తెలంగాణలోని 17 లోక్‌సభ నియోజకవర్గాలకు, ఏపీలో 25 పార్లమెంట్, 175 అసెంబ్లీ స్థానాలకు ఈనెల 13న పోలింగ్ జరగనున్న విషయం తెలిసిందే. అత్యంత సమస్యాత్మక ప్రాంతాలైన అరకు, పాడేరు, రంపచోడవరంలో సాయంత్రం 4 గంటలకు, సమస్యాత్మక నియోజకవర్గాలైన పాలకొండ, కురుపాం, సాలూరులో 5 గంటలకు ప్రచారం నిలిపివేశారు. రాష్ట్రంలోని మిగతా 169 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాయంత్రం 6 గంటలకు ప్రచారం పరిసమాప్తమైంది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత తెదేపా అధినేత చంద్రబాబు దాదాపు 90 ప్రజాగళం సభల్లో పాల్గొన్నారు. ఎన్డీయే కూటమి తరఫున ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, జనసేన అధినేత పవన్ కల్యాణ్, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.తెలంగాణలోని 106 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో సోమవారం సాయంత్రం 6 గంటల వరకు, 13 సమస్యాత్మక సెగ్మెంట్లలో సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఓటింగ్‌కు నిర్దేశించిన సమయం ప్రకారమే శనివారం సాయంత్రం ప్రచారానికి గడువు ముగిసింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, భారాస, భాజపాలు అన్ని స్థానాలకు పోటీ చేస్తున్నాయి. మెజారిటీ సీట్లను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పరస్పర విమర్శలు, ఆరోపణలతో రాజకీయ వాతావరణాన్ని వేడెక్కించాయి. శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, భారాస అధ్యక్షుడు కేసీఆర్ సహా అనేకమంది ముఖ్యనేతలు విస్తృతంగా ప్రచారం చేశారు. రాష్ట్రంలోని 16 స్థానాల్లో మూడు ప్రధాన పార్టీలు తీవ్రంగా పోటీపడుతుండగా, హైదరాబాద్‌లో మాత్రం ఎంఐఎం కీలకంగా ఉంది. నామినేషన్ల పక్రియ ప్రారంభం కాకముందే మూడు పార్టీలు ప్రచారాన్ని ప్రారంభించాయి. బహిరంగ సభలు, కార్నర్ మీటింగ్‌లు, సమావేశాలు, రోడ్‌షోలకు అధిక ప్రాధాన్యం ఇచ్చాయి. కొన్ని ప్రాంతాల్లోనే అభ్యర్థులు ఇంటింటికీ తిరిగారు. ఎండల ప్రభావంతో ఉదయం, సాయంత్రం వేళల్లోనే నేతలు కనిపించారు. చివరి రెండు రోజులు వాతావరణం కొంత చల్లబడింది. ప్రచారంలో మాత్రం వాడీ వేడి పెరిగింది. చివరిరోజు సిఎం రేవంత్ రెడ్డి ప్రియాంకతో కలసి కామారెడ్డిలో ప్రచారం ముగించారు. కెసిఆర్ మీడియా సమావేశంతో తన ప్రచారం ముగించారు. కెటిఆర్, హరీష్ రావులు గతంలో కన్నా మిన్నగా ప్రచారంలో దూసుకుపోయారు. బిజెపి నేతలు కిషన్ రెడ్డి, బండి సంజయ్, అర్వింద్, ఈటెల రాజేందర్ కూడా జోరుగా ప్రచారం నిర్వహించారు.

## కాంగ్రెస్ గెలిస్తేనే పేదలకు మేలు

బీజేపీ అన్నదమ్ముల మధ్య చిచ్చుపెడుతుందని, దేశసంపదను బడా వ్యాపారులకు పంచుతుందని ఆరోపించారు. మోదీ పదేళ్ల కాలంలో ధనిక వర్గాలకు మాత్రమే మేలు జరిగిందన్న ప్రియాంక.. ఐదారుగురి ప్రయోజనాల కోసం మాత్రమే మోదీ పనిచేస్తున్నారని మండిపడ్డారు. రూ. 16 లక్షల కోట్లను మోదీ తన మిత్రులకు రుణమాఫీ చేశారు కానీ పేద రైతులకు మాత్రం రుణమాఫీ చేయలేదన్నారు. ఈ ఎన్నికలతో మోదీ పని ఖతం అని జోస్యం చెప్పారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో గ్యాస్ సిలిండర్ ధర రూ.1200 ఉంటే, తెలంగాణలో రూ.500కే ఇస్తున్నామని చెప్పారు ప్రియాంక. తెలంగాణ నుంచే మార్పు మొదలైందని తెలిపారు. బీజేపీ పాలనలో పేదలపై వేసే పన్నులు నిరంతరం పెరుగుతూనే ఉంటాయని తెలిపారు. దేశ ప్రజలు చెప్పే సమస్యలు వినడానికి కాంగ్రెస్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని.. ప్రజలకు జవాబుదారీగా ఉండాలని కాంగ్రెస్ నేతలు భావిస్తారని తెలిపారు. ఈ దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని చెప్పారు.

## ఐదేళ్లలో తెలంగాణకు లక్షల కోట్ల నిధులు

**మిగులు బడ్జెట్ రాష్ట్రం ఇప్పుడు అప్పులపాలు**
**తెలంగాణలో 10 ఎంపీ సీట్లు తప్పక గెలుస్తున్నాం**
**మీడియా సమావేశంలో అమిత్ షా వెల్లడి**

**హైదరాబాద్,మే11:** మిగులు బడ్జెట్ రాష్ట్రం తెలంగాణ ఇప్పుడు అప్పులపాలయ్యిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా విమర్శించారు. గతంలో భారాస అప్పులు చేసినట్లే కాంగ్రెస్ కూడా చేస్తోందని ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పదేళ్లలో తెలంగాణకు రూ.లక్షల కోట్ల నిధులు ఇచ్చామని చెప్పారు. మరోసారి కేంద్రంలో భాజపా అధికారంలోకి రావడం ఖాయం. తెలంగాణలో 10 ఎంపీ సీట్లు తప్పక గెలుస్తున్నాం. 11 చోట్ల విజయావకాశాలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా 400 సీట్లు వస్తాయని మాకు పూర్తి విశ్వాసం ఉంది. మోదీ ప్రధానిగా ఉంటేనే దేశం సురక్షితంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. మోదీ పాలనలో ఉగ్రవాద దాడులు లేవు. తెలంగాణలో రామగుండం ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ నిర్మించాం. సమ్మక్క- సారక్క గిరిజన విశ్వవిద్యాలయం మంజూరు చేశాం. ఇలా ఎన్నో



కీలక సంస్థలను నెలకొల్పాం. తెలంగాణ ప్రభుత్వ స్టీరింగ్ ఇప్పటికీ ఓవైసీ చేతిలోనే ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలుకావడం లేదు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామన్నారు. అదీ లేదు. రైతు భరోసా కింద రూ.15వేలు ఇస్తామని చెప్పి.. ఇవ్వలేదు. కౌలు రైతులకు రూ.15వేల ఆర్థిక సాయం లేదు. విద్యార్థులకు రూ.5 లక్షలు ఇస్తామని చెప్పి మోసం చేశారు. భాజపా ప్రభుత్వం రిజర్వేషన్లు రద్దు చేస్తుందంటూ కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది. నా వీడియోను ఎడిట్ చేసి తప్పుడు ప్రచారం చేశారు. కాంగ్రెస్ వస్తే.. మళ్లీ ఆర్టికల్ 370ని పునరుద్ధరిస్తారని అమిత్ షా అన్నారు.తెలంగాణలో బీజేపీకి మంచి స్పందన ఉందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. రాష్ట్రంలో బిజెపి 10 సీట్లు గెలుస్తుందని చెప్పారు. మూడోసారి మోదీ ప్రధాని కావడం ఖాయమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం స్టీరింగ్ ఇంకా ఓవైసీ చేతిలోనే ఉందన్నారు. కాంగ్రెస్ కు తెలంగాణ ఏటిఎంలా మారిందని విమర్శించారు. దక్షిణాదిలో బీజేపీ అధ్భుతంగా విజయం సాధించబోతుందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు.

## తెలంగాణకు ఏమీ ఇవ్వలేదని ఇన్ని అసత్యాలా

**సిఎం రేవంత్ రెడ్డి తీరుపై కిషన్ రెడ్డి ఆగ్రహం**
**సిఎంకు లేఖ రాసిన కేంద్రమంత్రి**



**హైదరాబాద్,మే11**:కేంద్రమంత్రి, భారతీయ జనతా పార్టీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డికి మరో లేఖ రాశారు. లోక్ సభ పోలింగ్ కు ముందు శనివారం లేఖ రాసిన కిషన్ రెడ్డి.. పలు విషయాలను ప్రస్తావించారు. ఆరు గ్యారెంటీలు.. 420 హామీలు అంటూనే.. కేంద్రం తెలంగాణకు ఏం ఇవ్వలేదని చెప్పడం కరెక్ట్ కాదంటూ పేర్కొన్నారు. 'కొద్దిరోజుల క్రితం జాతీయ మేనిఫెస్టోప్రకటనలో భాగంగా తెలంగాణకు ప్రత్యేకంగా మీరు హామీలు ఇవ్వడం.. గత 10 ఏళ్లలో తెలంగాణకు మోదీ ప్రభుత్వం దాదాపు రూ.9 లక్షల కోట్ల సహకారం అందించిన విషయం తెలిసి ఉండీ.. మీ పార్టీ ప్రకటనల్లో తెలంగాణకు మోదీ ప్రభుత్వం ఏం చేయలేదంటూ విమర్శలు చేయడం? మీ పార్టీ మరంత దిగజార్చేలా ఉన్నాయన్నారు. తెలంగాణ ప్రజలను అవమానించేలా ఉన్నాయి. ఎందుకంటే వీటిలో చాలా హామీలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అమలు చేసింది.. మరికొన్నింటిని అమలు చేస్తోంది.. అంటూ పేర్కొన్నారు. ఇప్పటికే 6 గ్యారెంటీలు, 420 వాగ్దానాలు అమలు చేయలేని మీరు తెలంగాణ ప్రజల దృష్టిలో ఈ లేఖ ద్వారా మీ పార్టీ విశ్వసనీయతరాహిత్యాన్ని తెలంగాణ ప్రజల ముందు ఉంచే ప్రయత్నం చేస్తున్నాను. మీ మేనిఫెస్టోలో పేర్కొన్నవిషయాలను.. ఆయా అంశాల బ్యాక్‌గ్రౌండ్‌ను, తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాన్ని వివరిస్తున్నాను'.. అంటూ కిషన్ రెడ్డి లేఖలో పలు విషయాలను ప్రస్తావించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో బీజేపీ మెనిఫెస్టోలో పొందు పర్చిన విషయాలను చేర్చారని.. అటు ఇటుగా మార్చారంటూ కిషన్ రెడ్డి విమర్శించారు. 73వ, 74వ రాజ్యాం గ సవరణ ద్వారా పంచాయతీలకు నేరుగా కేంద్ర నిధుల మంజూరు చేస్తుందని.. కానీ.. దీనిపై కాంగ్రెస్ అసత్య ప్రచారం చేస్తుందన్నారు. పలు విషయాల గురించి కిషన్ రెడ్డి లేఖలో వివరించారు.

## రాజ్యాంగాన్ని తొలగించే ప్రయత్నాలు

**బిజెపిది విభజించు పాలించు విధానం**
**పేదల కోసం కంటితుడుపు చర్యలు**
**అసెంబ్లీలో మాదిరే పార్లమెంట్‌లోనూ కాంగ్రెస్‌కు ఓటేయాలి**
**తాండూరు సభలో ప్రియాంక పిలుపు**
**పార్లమెంట్‌లో కాంగ్రెస్ బలం పెరగాలన్న సిఎం రేవంత్**

తాండూరు,మే11(ఆర్ఎన్ఎ): రాజ్యాంగాన్ని పూర్తిగా తొలగించాలని దేశంలో ప్రయత్నం జరుగుతోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ ఆరోపించారు. భాజపా పాలిత రాష్ట్రాల్లో పేదలను ఆదుకునే పథకాలేవీ ఉండవని చెప్పారు. రైతుల, నిరుపేదలు, మహిళల కోసం ఆ ప్రభుత్వం ఏమీ చేయదన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో గ్యాస్ సిలిండర్ రూ.1200 ఉందని, తెలంగాణలో రూ.500కే ఇస్తున్నామని గుర్తు చేశారు. వికారాబాద్ జిల్లా తాండూరులో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో ప్రియాంక ప్రసంగించారు. రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. భాజపా పాలనలో పేదలపై వేసే పన్నులు నిరంతరం పెరుగుతూనే ఉంటాయి. పేద రైతులు రూ.50 వేలు, రూ.లక్ష రుణాలు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వారికి రుణమాఫీ చేసేందుకు భాజపా సర్కార్ అంగీకరించదు. కానీ, బడా వ్యాపారులకు మాత్రం భాజపా సర్కార్ రూ.16 లక్షల కోట్లు మాఫీ చేసింది. కీలకమైన సంస్థలను తమ చెప్పుచేతల్లో పెట్టుకొని ఆడిస్తోంది. ప్రజలు ఎలా బతుకుతున్నారో తెలుసుకునే ప్రయత్నాన్ని మోదీ ఎప్పుడూ చేయరు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రం వచ్చి ధర్మం అనే నినాదం ఎత్తుకుంటారు. ప్రజల మధ్య మతం చిచ్చు పెట్టి ఓట్లు వేయించుకుంటారు. కాంగ్రెస్‌పై భాజపా నేతలు ఎన్నో అబద్దాలు చెప్తున్నారు. కాంగ్రెస్ కొందరి ఆస్తులు గుంజుకొని మరో వర్గానికి ఇస్తుందని భాజపా దుష్ప్రచారం చేస్తోందని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి మోదీ దానిని రాయలేదు. మన పూర్వీకులు ఎంతో కృషి చేసి భావితరాల కోసం రూపొందించారు. రాజ్యాంగమే మనకు ఎన్నో అవకాశాలు కల్పించింది. 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేది రాజ్యాంగం మాత్రమే. తెలంగాణ ప్రజలు చైతన్యవంతులని మరోసారి చాటి చెప్పాలి. ఈ
రాష్ట్రానికి భాజపా ఏం చేసిందో అడగాలి. ఈ ప్రాంతం ఎంతో సుభిక్షమైనది. తెలంగాణ ప్రజలు ఎంతో కృషి చేసి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకున్నారు. భాజపా అబద్దాలు నమ్మి.. మోసపోయేది లేదని చాటి చెప్పాలి' అని ప్రియాంక పిలుపునిచ్చారు. దేశ ప్రజల మధ్య చిచ్చుపెట్టి లబ్ధి పొందాలని బిజెపి ప్రయత్నిస్తుందని ప్రియాంకగాంధీ అన్నారు. గడిచిన పదేళ్లలో మోదీ సర్కార్ బడా వ్యాపారుల కోసం మాత్రమే పనిచేసిందన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల కోసం మోదీ ప్రభుత్వం ఏనాడు పనిచేయలేదని విమర్శించారు. వాస్తవాలు తెలియకుండా మీడియాను మేనేజ్ చేస్తున్నారని ఫైరయ్యారు. గత ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని ప్రియాంకగాంధీ అన్నారు.బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చూస్తుందని.. బిజెపి కుట్రను అడ్డుకోవాలంటే కాంగ్రెస్ ను గెలిపించాలని ప్రియాంక గాంధీ చెప్పారు. హిందూ, ముస్లింల మధ్య చిచ్చు రాజేసి రాజకీయాలు చేసి, బీజేపీ సీట్లు నెగ్గే ప్రయత్నం చేస్తుందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. పటాన్ చెరు ప్రాంతానికి గోదావరి జలాలు రావాలన్నా, మెట్రో రైలు రావాలన్నా కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. మాదిగల వర్గీకరణతో పాటు ముదిరాజులను బీసీ-డీ గ్రూప్ నుంచి బీసీ-ఏ గ్రూప్ లోకి మార్చాలన్నా కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని సిఎం రేవంత్ రెడ్డి కోరారు. రిజర్వేషన్లు తొలగిస్తామని బీజేపీ అగ్రనేతలు చెబుతున్నారని, రాజ్యాంగాన్ని సైతం మార్చే యోచనలో బీజేపీ ఉందని ఆరోపించారు. యువతకు ఉద్యోగాలు రావాలన్నా, ఉపాధి అవకాశాలు పెరగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా రాష్ట్రానికి వచ్చినా కొత్త ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వకపోగా, ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నం మాత్రం చేశారని విమర్శించారు. ల్గ÷తులకు రుణమాఫీ చేసి వారి రుణం తీర్చుకుంటానని రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం నిర్లక్ష్యంతో రంగారెడ్డి జిల్లా వెనుకబడిందని, అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులు నెగ్గాలన్నారు. వికారాబాద్ జిల్లా తాండూరులో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జనజాతర సభలో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీతో కలిసి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పాలమూరు రంగారెడ్డిని చేపట్టింది కాంగ్రెస్ పార్టీ అని, కానీ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును బీఆర్ఎస్ పార్టీ నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఎన్నిసార్లు అడిగినా పాలమూరు ఎ÷-జాజెక్టుకు కేంద్రంలోని బీజేపీ సర్కార్ జాతీయ హోదా ఇవ్వలేదని ఆరోపించారు. చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపించాలని ప్రజలను రేవంత్ రెడ్డి కోరారు. పార్లమెంట్ లో మన బలం పెరిగితే ప్రాజెక్టులకు జాతీయ హోదా, తెలంగాణ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. రైల్వే కోచ్, ఐటీఐఆర్ కారిడార్, బయ్యారం ఉక్కు కర్మాగారం అడిగినా కేంద్రం ఇవ్వలేదన్నారు. రైతు భరోసా కింద రూ.7500 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం నిధులు ఇవ్వలేదు, కాలేజీలు ఇవ్వలేదు, ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వలేదని, కేంద్రం తెలంగాణకు కేవలం గాడిద గుడ్డు ఇచ్చిందంటూ రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. పాలమూరు-రంగారెడ్డి ఎ÷-జాజెక్టుకు జాతీయ హోదా అడిగినా కేంద్రం ఇవ్వలేదని సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. కేంద్రం నిర్లక్ష్యంతో రంగారెడ్డి జిల్లా అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. రంగారెడ్డి అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ గెలవాలని సీఎం అన్నారు. వికారాబాద్ జిల్లాకు కాంగ్రెస్ పార్టీ అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును బీఆర్ఎస్ పార్టీ పడావు పెట్టిందని విమర్శించారు. బయ్యారం ఉక్కు కర్మాగారం, రైల్వే కోచ్, ఐటీఐఆర్ కారిడార్ అడిగితే బీజేపీ ఇవ్వలేదని.. బీజేపీ ఇచ్చింది గాడిద గుడ్డు అని విమర్శించారు.

# ఆడంబర ప్రచారాలతో బొక్కబోర్లా !

తొలుత నరేంద్ర మోడీ గుజరాత్ నమూనా అంటూ.. బాగా ప్రచారం చేసి అందరినీ నమ్మించారు. దూరం కొండలు నునుపు అన్న చందంగా అంతా నిజమూనని భ్రమించారు. ఈ ప్రచారంతో గుజరాత్ సిఎంగా ఉన్న నరేంద్ర మోడీ..దేశంలో అధికారంలోకి రాగలిగారు. ప్రధాని కాగలిగారు. వరుసగా రెండోసారి ప్రధాని అయ్యారు. ఇప్పుడు మూడోసారీ అదే ప్రయత్నంలో ఉన్నారు. అయితే గుజరాత్ నమూనా అంటే ఏమిటో ఇప్పుడు దేశప్రజలు రుచి చూస్తున్నారు. ప్రైవేటీకరణ, పరిశ్రమల మూసివేత, జిఎస్టీ వాతలు, నోట్లరద్దు, ఉద్యోగాల నియామకాల నిలిపివేత వంటి అనేకానేక చర్యలతో దేశ ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. ధరలు పెరుగుతున్నా పట్టించుకోక పోవడం, వ్యవసాయాన్ని బ్రహ్మాండం చేస్తామని చెప్పి, రైతులు రోడ్డెక్కినా పట్టించుకోక పోవడం, పార్లమెంటులో ఏ విషయమైనా చర్చించక పోవడం, ధరలను పెంచుతూ పోవడం అన్నీ గుజరాత్ నమూనాలుగా ఇప్పుడు ప్రజలు భావిస్తున్నారు. యూపిఎ ప్రభుత్వంలో ఇంత అధ్వాన్నంగా పరిస్థితులు లేవు. అయితే పదేళ్లలో మోడీ నిర్వాకం వల్ల బతుకులు దుర్భరంగా మారాయి. బియ్యం మొదలు, ఉప్పులు పప్పులు, గ్యాస్ పెట్రో దరలు విపరీంగగా పెంచేశారు. ఔషధాల ధరలు అందుబాటులోకి రావడం లేదు. ఇవన్నీ కూడా గుజరాత్ మోడల్ కాబోలు అని ముక్కున వేసేసుకునేలా మన మోడీ చేసారు. అంతేనా అంటే భారతీయ జనతాపార్టీలో ఏకఛత్రాధిపత్యం సాగిస్తున్నారు. ఇప్పుడు పార్టీలో ఆయనను ఎదిరించే వారు కానీ...నిలదీసే వారు కానీ..ఇలా ఎందుకు చేస్తున్నారని అడిగేవారు కూడా లేకుండా పోయారు. ఇకపోతే బిజెపిలో సీనియర్లు అంతా ఇంటికే పరిమితం అయ్యారు. అద్వానీ, మురళీమనోహర్ జోషి లాంటి వారు వయసురీత్యా ఇంటికే పరిమితం అయ్యారు. అలాగే ఉన్న కొందరు సీనియర్లను పొగబెట్టి బయటకు పంపారు. కాశ్మీర్‌లో 370 రద్దు, సుప్రీంలో అయోధ్య అంశంలో విజయం, కాశీ కారిడార్‌లను చూపుతూ అదే పెద్ద విజయంగా..దేశ ప్రజలకు అన్నం పెట్టేదిగా చూపుతూ సోషల్ మీడియాలో రోజూ ప్రచారాలు చేసుకుంటున్నారు. మోడీని దైవాంశ సంభూతుడిగా కీర్తిస్తున్నారు. దేశంలో నేటికీ కరెంట్, మంచినీటి కొరత, సాగునీటి తిప్పలు, ధాన్యంసేకరణ, సాగు సమస్యలు అలాగే ఉన్నాయి. ఈక్రమంలో ఇంకా ప్రజలను ప్రచారంలో ముంచెత్తి పబ్బం గడుపుకునే ప్రయత్నాలే సాగుతున్నాయి. మోడీ పాలనలో గుజరాతీలైన ఆదానీ, అంబానీలు కోట్లకు పడగలెత్తారు. నిజానికి దేశంలో జరుగుతున్న అభివృద్ధిని, వివిధ రాష్ట్రాల్లో జరగుతున్న అభివృద్ధిని లెక్కల్లోకి తీసుకుంటే దేశంలో ఆర్థికంగా మనం ఎంత అట్టుడుగున ఉన్నామో తెలుస్తుంది. తెలంగాణలో కూడా కెసిఆర్ కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేశారు. దీనిని తెలంగాణ మోడల్ అంటూ ప్రజలను నమ్మించి మోసం చేశారు. ఎపిలోనూ జగన్ బటన్



నొక్కుడుతో ఇదే అభివృద్ధి అని నమ్మిస్తున్నారు. విపక్షాలు చేస్తున్న అవినీతి ఆరోపణలు పక్కన పెట్టి తమది ఉత్తమమైన మోడల్ అంటూ అటు నరేంద్రమోడీ, ఇటు కెసిఆర్, జగన్‌లు ప్రచారంలో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నాలు చేశారు. గత ఎన్నికల్లో నిజాలు గుర్తించిన ప్రజలు తెలంగాణలో కెసిఆర్ పాలనకు చెక్ పెట్టారు. అభివృద్ధి నమూనాలో తెలంగాణ ఎంతో ఘనత సాధించిందని చెప్పడం అంతా డొల్ల అని తేలిపోయింది. అలాగే ఎపి కూడా డొల్ల అని తేలింది. గుజరాత్ కూడా డొల్ల అని తేలింది. వీరు గొపపగా చెప్పుకుంటున్న అభివృద్ధి నమూనా ఎంత మోసమో అన్నది కళ్లకు కనిపిస్తోంది. 24గంటల కరెంట్, సాగునీటి లభ్యత, చెరువుల పూడికతీత, పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, కులవృత్తులకు ప్రోత్సాహం వంటివన్నీ ఊదరగొట్టి ప్రజలను భ్రమల్లో బతికేలా చేశారు. గుజరాత్‌లో అంతా మంచి జరిగితే ఇప్పుడు అక్కడ అభివృద్ధి కళ్లకు కనిపించాలి. .గుజరాత్‌లో బిజెపి ప్రభుత్వం పట్ల పెచ్చరిల్లుతోన్న ప్రజావ్యతిరేకత ఎన్నికల్లో ప్రతిఫలించ కుండా తిమ్మినిబమ్మిని చేసే సకల విద్యలను మోడీద్వయం అనుసరిస్తోంది. అది ఎలా అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పడం అంత సులభం కాదు. గత ఎన్నికలకంటే ఈ సారి అత్యధిక సీట్లు సాధిస్తామని బిజెపి చెప్పుకుంటోంది. మొత్తంగా గుజరాత్ నమూనా తేలిపోయింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా స్వంత రాష్ట్రమైన గుజరాత్‌లో కూడా తమ ప్రభుత్వం పట్ల ప్రజా వ్యతిరేకత ఉందని ఈ ఇద్దరికి కూడా బాగా తెలుసు. నిజానికి గుజరాత్ మోడల్ బాగా సక్సెస్ అయివుంటే ఇలా జరిగేది కాదు. ఓట్లు చీలిపోవడం వల్ల తాము విజయం సాధిస్తామని బిజెపి అంచనాకు వచ్చేది కాదు. లేని అభివృద్ధిని భూతద్దంలో పెట్టి చూపించి ప్రజలను మభ్యపెట్టి విజయం సాధించడానికి బిజెపి గుజరాత్‌లో చేసిన ప్రయత్నాలు ఇప్పటి వరకు విజయం సాధించాయి. దేశంలోనూ అదే తరహాలో ప్రయత్నాలు సాగిస్తున్నారు. అయితే ఇది ఎల్లకాలం పనిచేయదని కమలనాథులు గుర్తించడం లేదు. కాంగ్రెస్‌ను అణగదొక్కా మని, ఆప్‌ను కేసుల్లో ఇరికించామని, ఇక తమకు తిరుగులేదని భావిస్తున్నారు. మానవ అభివృద్ధి సూచికలు గుజరాత్ నమూనాలోని డొల్లతనాన్ని బహిర్గతం చేస్తున్నాయి. అందుకే ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షాలు తమ రాష్ట్రంలో ఎన్నికల ప్రచార సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. ప్రజలు అనుకూలంగా ఉన్నప్పుడే మంచి పనులతో ఆకట్టుకోవాలి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై క్షేత్రస్థాయి అధ్యయనం చేస్తూ ముందుకు సాగితేనే బిజెపిని ఆదరిస్తారు. లేకుంటే గంగలో కలిపేస్తారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఇప్పుడు బిజెపి ఏ మేరకు విజయం సాధిస్తుందన్నది చూడాలి. అబద్దాలను అదేపనిగా ప్రచారం చేస్తే కెసిఆర్‌కు పట్టిన గతే అందరికీ పడుతుంది.

# ఆర్థిక విజయాలు సాధిస్తే..ఎందుకీ దౌర్భాగ్యం

**- ప్రజలను బజారున పడేసే విధానాలు ఎన్నాళ్లు - సామాన్యులు బతకులు దుర్లభం అవుతున్నా పట్టింపేది**

**న్యూఢిల్లీ,మే11:** సంకల్పం ఎంత గొప్పదయినా కావచ్చు... కానీ ఆచరణలో దానిని చేసి చూపితేనే లక్ష్యం నెరవేరుతుంది. తొలిసారి పార్లమెంట్ గడప దొక్కినప్పుడు ప్రోగ్రెస్ రిపోర్ట్ అందిస్తానని ఆనాడు మోడీ ప్రకటించారు. పనుల ద్వారా తానేంటో చూపుతానని అన్నారు. సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నట్లు కనిపించారు. కానీ ఈ నాలుగేళ్ల కాలంలో ప్రజలు గతంలో కన్నా హీనంగా బతుకీడు స్తున్నారు. వారి ఆశలు అడియాశలు అయ్యాయి. బతుకు భారంగా మారింది. అయినా వరుస విజయాలే లక్ష్యంగా పాలన సాగుతోంది తప్ప ప్రజలు మెచ్చే పాలన సాగడం లేదన్నది యాదార్థం. ఇది గమనించకుండా ప్రధాని మోడీ తన పాలనా తీరును కొనసాగిస్తున్నారు. తాను 140 కోట్ల మంది భారీతీయుల గొంతుక అంటున్న ప్రధాని ఇప్పటి వరకు నోట్ల రద్దు, జిఎస్టీ వంటి విషయాలపై స్పష్టత ఇవ్వడం లేదు. ప్రజల గొంతుక కాస్తా పారిశ్రామికవేత్తల గొంతుకగా మారింది. ఎదురవుతున్న సవాళ్లను పర్యవసానాలను ప్రధాని మోడీ ఎక్కడా తన ప్రచారంలో ప్రస్తావించడం లేదు. వాటి విపరీత ప్రభావాలను చర్చించడం లేదు. వాటి కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయడం లేదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుదేలయినా పట్టించుకోవడం లేదు. ధరలు ఆకాశాన్నంటినా గమనించడం లేదు. ధాన్యం ఉత్పత్తులు పెరిగినా రైతులకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. బ్యాంకులకు వెళ్లడం మహాపాపం అన్న విధంగా వ్యవస్థ తయారయినా దానిని పట్టించుకోవడం లేదు. ఇలా చెప్పు కుంటూ పోతే ప్రజలు కడుపునిండా తిని, నిద్రపోతున్నారన్న భావన లేకుండా పోయింది. సామాన్యులు సంపన్నులుగా మారకున్నా కూలీనాలీ చేసుకుని బతకగలగాలి. అలాంటి స్థితి ఉండాలి. పేదమధ్య తరగతి ప్రజలు భరోసాగా మనగలగాలి. కానీ అలాంటి పరిస్థితులు ఈ పదేళ్లలో మాయమయ్యాయి. భారత ఆర్థికవ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచమంతా ఈ విషయాన్ని గుర్తించిందని ప్రచారం చేసుకోవడంతో సామాన్యులు కడుపు నిండదు. పేదరికం పోతే ఇంకా ఉచిత బియ్యం పంపిణీ ఎందుకు చేస్తున్నారో చెప్పరు. గోదాముల్లో మగ్గుతున్న ధాన్యం బయటకు రావడం లేదు. ఇవన్నీ వినడానికి లేదా విదేశాల్లో ఉన్నవారికి చెబితే బాగానే ఉంటాయి. కానీ అదే సందర్భంలో దేశప్రజల మనోగతం ఏమిటో ప్రధాని గుర్తించడం లేదు. చాయ్‌వాలా నుంచి ఎదిగిన మోడీ క్షేత్రస్థాయిలో సమస్యలు ఎలా ఉంటాయో తెలియని వ్యక్తి కాదు. క్షేత్రస్థాయిలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు ఏంటో కొత్తగా తెలుసుకోవాల్సిన అవసరం లేదు. ఎంతసేపు విదేశీ పెట్టుబడులు, జిడిపి కాదు.. ప్రజల గొంతుక అంటే ప్రజలు ఏం చెబుతారో వినాలి. వినడం నేర్చుకుంటే పరిష్కారం చూపే ప్రయత్నం చేయవచ్చు. విపక్షాల విమర్శలను కూడా ప్రజల గొంతుకగా భావించాలి. అయితే విపక్షం విమర్శల కన్నా ఆరోపణలకు ఎక్కువ ప్రాధాన్యమిస్తోందని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో కేవలం అక్కడ విజయమే లక్ష్యంగా పావులు కదిపారు. ప్రజల సంకల్పాన్ని నెరవేర్చేందుకు తాను నిజాయతీతో కృషి చేస్తున్నానని ప్రధాని మోదీ చెప్పారు. అభివృద్ధే తన మంత్రమని, అందులో రాజీ లేదని పదేపదే పలు ప్రచార సభల్లో స్పష్టం చేస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితుల గురించి ఆరా తీయడం లేదు. ఎన్నికల ముందు కూడా ఇంకా అబద్దాలే ప్రచారంలో ముందున్నాయి. మన దేశంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు బాగా పెరిగాయని, ఈ ప్రభుత్వానికి భిన్నమైన ఆలోచన ఉందని, దేశీయంగా భారత్ బాగా పనిచేస్తోందని అంతర్జాతీయ సమాజం గుర్తించిందని, ప్రపంచ దృష్టిని ఆకర్షించడం మంచి పరిణామని అంటున్నారు. సామాజిక, ఆర్థిక, సుపరి పాలనకు సంబంధించి ప్రభుత్వం సాహసోపేతమయిన విధాన చర్యలను తీసుకుంటోందని వెల్లడించారు. దేశంలో సులభతర వాణిజ్యం మెరుగయిందని, ప్రపంచానికి అదేంటో తెలుసని అన్నారు. ప్రపంచం నేరుగా భారత్‌తో మాట్లాడాలను కోవడం సహజమని, మన విధానాలు, సామర్థ్యం గురించి నేరుగా వినాలను కుంటోందని, నాయకుడి నుంచి వినడం ముఖ్యమని చెప్పారు. ఆర్థిక విజయాలంటే ప్రజల జీవన ప్రమాణాలు పెరగడం. విద్య,వైద్య రంగాలు అభివృద్ధి చెందాలి. పర్యావరణం మెరుగు పడాలి. ఈ దిశగా అడుగులు వేయాలి. విదేశాలకు వెళ్లి మన గొప్పలు చెప్పుకున్నంత మాత్రాన ప్రజల జీవితాల్లో మార్పు రాదని గుర్తుంచుకోవాలి. మన ప్రజలు వెళ్లి విదేశాల్లో గొప్పగా చెప్పుకోగలగాలి. గొప్పగా బతుకుతున్నారని చెప్పుకోవాలి. అప్పుడే భారత్ గొప్పతనం ప్రపంచం తెలుసుకుంటుంది. రాజకీయ అవినీతికి అడ్డుకట్టవేసి ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలను చేస్తే ప్రజలు గర్విస్తారు. ఈ ఎన్నికల తరవాత అయినా పాలకులు ఎవరైనా ఈ తరహా ఆలోచన చేయాలి. పెరిగిన ధరలు కంట్రోల్ చేయాలి. ఉపాధిరంగాలను ప్రోత్సహించాలి. అప్పుడే దేశం బాగుపడుతుంది.

# సొంతూరులో ఓటేద్దాం..చలో చలో

**- ఓటేసేందుకు బయలుదేరిన నగరవాసులు - విజయవాడ హైవేపై వాహనాల రద్దీ**

**- భారీగా ధరలు పెంచేసిన ప్రైవేట్ ట్రావెలర్స్ - విజయవాడ బస్సుల కోసం కిటకిటలాడి బస్టాండ్లు**

**హైదరాబాద్,మే11:** హైదరాబాద్‌లో వివిధ ఉద్యోగాలు, ఉపాధి కోసం వచ్చి స్థిరపడ్డవారు తమ ఓటు హక్కు వినియోగించుకు నేందుకు సొంతూళ్లకు బయలుదేరారు. శనివారం నుంచి మూడు రోజులు సెలవులు కావడంతో సొంతూళ్లకు వెళ్లారు. దీంతో విజయవాడ హైవే వాహనాలతో రద్దీగా మారింది. మే 13న పోలింగ్ కావడం, వరుసగా మూడు రోజులు సెలవులకారణంగా ప్రజలంతా సొంతూళ్ల బాట పట్టారు. వీకెండ్‌తో పాటు సోమవారం పోలింగ్ నేపథ్యంలో తెలుగు ప్రజలు పల్లెలకు వెళ్లేందుకు పెద్ద సంఖ్యలో బస్టాండ్లకు చేరుకుంటున్నారు. ఏపీలో ఓట్ల పండుగ మొదలు కానుంది. ఎన్నికల వేళ అక్కడ తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు హైదరాబాద్‌లో స్థిరపడిన ఓటర్లు భారీగా తరలివెళ్తున్నారు. ఉద్యోగ, ఉపాధి కోసం ఇక్కడ ఉండి ఐదేళ్లకోసారి తమకు ఇష్టమైన నాయకున్ని ఎన్నుకునేందుకు ఉత్సాహంగా సొంతూళ్లకు కదులుతున్నారు. ఈ క్రమంలో చాలామంది ఓటర్లు ప్రత్యేక బస్సులు, రైళ్లలో ఊర్లకు చేరుకుంటుండగా.. ఇంకొందరు తమ సొంత వాహనాల్లోనే స్వస్థలాలకు బయలుదేరారు. దీంతో



హైదరాబాద్ - విజయవాడ హైవేపై రద్దీ నెలకొంది. వారాంతం, వరుస సెలవులు, పోలింగ్ కు ఇంకా రెండు రోజులే టైం ఉండడంతో శనివారం వేకువజాము నుంచే జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జాం నెలకొంది. ఈ వాహనాలు విజయవాడ మీదుగా రాజమహేంద్రవరం, విశాఖ వైపు తరలివెళ్తున్నాయి. జాతీయ రహదారిపై రద్దీ నేపథ్యంలో నెమ్మదిగా కదులుతున్నాయి. మరోవైపు, హైదరాబాద్ శివారు హయత్ నగర్ నుంచి అబ్దుల్లాపూర్ మెంట్ వరకూ ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతోంది. అటు, చౌటుప్పల్, పంతంగి టోల్ ఎ÷-లాజాల వద్ద కూడా పెద్ద సంఖ్యలో వాహనాలు బారులు తీరాయి. ఇప్పటికే అనేక మంది వెళ్లిపోగా.. మరికొందరు ఉదయం నుంచి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఎంజీబీఎస్ వద్ద సొంతూళ్లకు ఓటు హక్కు వినియోగించు కోవడానికి వెళ్తున్న వారితో బస్టాండ్ కిక్కిరిసి పోయింది. అయితే ఆర్టీసీ సరిపడా బస్సులు ఏర్పాటు చేయకపోవడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట, మహబూబ్ నగర్, ఖమ్మం, కోదాడ మార్గాల్లో సరిపడా బస్సులు లేక ప్రయాణికుల ఇక్కట్లకు గురయ్యారు. నగరంలోని అన్ని బస్ స్టేషన్ల వద్ద ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంది. ఎంజీబీఎస్, జేబీఎస్, మియాపూర్, కేపీహెచ్‌బీ, కూకట్ పల్లి బస్టాండ్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. వరసగా మూడు రోజుల సెలవులు, ఓటు వినియోగం నేపథ్యంలో నగర వాసులు సొంతుళ్ల బాటపట్టారు. స్పెషల్ బస్సులు టైంకి రాకపోవడంతో ప్రయాణికులు గంటలకొద్దీ పడిగాపులుకాస్తున్న పరిస్థితి కనిపించింది.

# ఓటర్లు చైతన్యం కావాలి

**ఓటేసేందుకు ముందుకు రావాలి**

**హైదరాబాద్,మే11:** ఓటర్లలో చైతన్యం రావాలి. ఓటేసేందుకు ముందుకు రావాలి. మనం వేసే ఓటుతోనే ప్రభుత్వాలు ఏర్పడుతాయని గుర్తించాలి. ప్రతి ఎన్నికల్లోనూ నిరాశా నిస్పృహలు కానవస్తున్నాయి. ఓటర్లలో ఇంకా చైతన్యం రావడం లేదు. ముఖ్యంగా ఉద్యోగులు ఇళ్లు వీడడం లేదు. సెలవు ఇచ్చినా ఇంటికే పరిమితం అవుతున్నారు. ఓటు అన్నది ప్రభుత్వాల ఏర్పాటులో కీలకం అన్నది గుర్తించడం లేదు. ఎవరికి వారు తమకెందుకులే అన్న చందంగా ఉండడంతో ఓటింగ్ శాతం తగ్గిపోతోంది. నిజానికి ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఈ పరిస్థితి మారడం లేదు. ఓటు వేయకుంటే సంక్షేమ, అభివృద్ధి పథకాలను కట్ చేయాలి. అలాగే ప్రభుత్వ సేవలు అందకుండా చేయాలి. అప్పుడే ప్రజలు ఓటు కోసం వస్తారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, నిరుద్యోగం, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల దుస్థితి, పట్టణ ప్రాంతాలలో మంచినీటి సమస్య తదితర అంశాలపై అధికార బిజెపి పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. ప్రధానంగా గ్యాస్ సిలిండర్ ధరల పెరుగుదల ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపనుంది. పాత పెన్షన్ పథకం అమలు చేయకపోవడంతో బిజెపిపై ప్రభుత్వ ఉద్యోగులు పూర్తి వ్యతిరేకంగా ఉన్నారు. ముస్లిం రిజర్వేషన్ల ఎత్తివేత వల్ల ముస్లింలు ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీకి దగ్గరవుతున్నారని, కర్నాటకలో ఇదే జరిగిందని కూడా భావిస్తున్నారు. నిజానికి బిజెపి పాలన దేశంలో ఏమంత గొప్పగా లేదు. డబుల్ ఇంజిన్ ఉన్న రాష్ట్రాల్లోనూ పెద్దగా గొప్పగా లేదు. ఈ క్రమంలో బిజెపికి ఓటేయాల్సిన అవసరం ఉందని ప్రజలు గుర్తిస్తారా అన్నది చూడాలి.

# ప్రత్యేకహోదాపై నోరుమెదపరేం

**- కాంగ్రెస్కు అధికారం వస్తేనే మేలు - కాంగ్రెస్ నేత తులసిరెడ్డి వెల్లడి**

**కడప,మే11** ఏపీకి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు తదితర అంశాలపై కేంద్రాన్ని ప్రశ్నించే దమ్ము ముఖ్యమంత్రి జగన్‌కు లేదని కాగ్రెస్ నేత తులసిరెడ్డి వెల్లడించారు. ప్రజలు వీధుల్లో పడి పోరాడుతున్నా పట్టించుకోవడం లేదని దీనికి అధికార బిజెపి మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ముఖ్యమంత్రి ప్రజల కష్టాలు చూసి ఎందుకు నోరు మెదపడంలేదని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా అంశంపై ప్రజలు ఇక నిలదీస్తారని తెలిపారు. ఎన్నికల్లో కనీసం ఈ అంశాలను ప్రస్తావించని టిడిపి కూటమిని, వైసిపిని ఓడించాలని అన్నారు. కాంగ్రెస్ గెలిస్తేనే ఈ లక్ష్యాలు సాధించుకోగలమని అననారు. కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకోవాల్సిందిపోయి డబ్బుల కోసం జలగల్లా పీక్కుతింటారా. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ అబద్దాలు, మోసాలతో పాలన సాగిస్తోందని, ఈ ప్రభుత్వానికి ప్రజలు బుద్దిచెప్పే రోజులు ఎంతో దూరంలో లేవంది. ఈ ఎన్నికల్లో గుణపాఠం చెబుతారని అన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం తిరోగమనంలో పయనిస్తోందని విమర్శించారు. ఉమమడి ఎపిలో వైఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి మినహా రాష్ట్రంలో గడిచిన పదేళ్లలో అసలేం జరిగిందని ప్రశ్నించారు. సహజ సందప, వనరులను దోచుకుని వాటి ద్వారా సంపాదించిన డబ్బులతో ఎన్నికల్లో గెలవాలని వైకాపా నేతలు ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇసుక, మద్యం అమ్మకాలతో వచ్చిన అవినీతి సొమ్ముతో ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారన్నారు. ఓటర్లకు డబ్బులు పంచుతున్నారని వాటికి ఆశపడి వారికి ఓటేస్తే అభివృద్ధిని అడ్డుకున్నవారవుతామన్నారు. జలాశయాలు కొట్టుకుపోవడానికి, వేలాది మంది నిరాశ్రయులుగా మారడానికి వైకాపా నేతల ఇసుక దోపిడీయే కారణమన్నారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు.

# దేశంలో మహిళా ఓటర్లదే పెద్ద సంఖ్య

**- ఓటింగ్‌లోనూ వారే ముందుంటున్నారు**

**- ప్రతి ఎన్నికల్లోనూ వారే కీలకం**

**న్యూఢిల్లీ,మే11:** లోక్ సభ ఎన్నికల్లో మహిళ ఓటర్లు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఓట్ల శాతంలోనూవారే అత్యధికంగా ఉన్నారు. అలాగే ఓట్లు వేయడంలోనూ మహిళలే ముందుంటున్నారు. ఇటీవల జరిగిన మూడు దఫాల్లోనూ మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓటేశారు. అలాగే పురుషుల కన్నా ఓటింగ్ శాతం అతివలదే నమోదవుతోంది. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో మహిళల ఓటింగ్ శాతం 0.16 ఎక్కువగా ఉంది. ఈ సారి అది మరింత పెరిగేందుకు అవకాశం ఉంది. అందుకోసం ప్రధాన రాజకీయ పార్టీలు మహిళల కోసం వరాలు కురిపిస్తున్నాయి. పొదుపు సంఘాలకు రుణం అందజేస్తూ ఆకర్షిస్తున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే కేంద్రంలో అధికారం చేపట్టే పార్టీకి మహిళ ఓటర్లు వెన్నెముకలా నిలుస్తున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించింది. ఆ ఎన్నికల్లో పురుషుల ఓటింగ్ శాతం 67,02 శాతం ఉంది. అదే మహిళల ఓటింగ్ 67.18 శాతంగా ఉంది. 0.16 శాతం అతివల ఓటింగ్ ఎక్కువగా ఉంది. నిజానికి ఓటింగ్ శాతం కాస్త ఎక్కువే.. అయినప్పటికీ దేశ రాజకీయ చరిత్రలో ఒక విప్లవాత్మక మార్పునకు నాంది పలికింది. ఆ ఒరవడిని కొనసాగిస్తే మహిళల ఓటింగ్ శాతం క్రమంగా పెరుగుతోంది. దాంతో ప్రభుత్వం ఏర్పడటంలో మహిళా శక్తి కీలకంగా మారనుంది. 2019లో కొత్త మహిళా ఓటర్ల సంఖ్య 7.5 శాతం పెరిగింది. 438 మిలియన్ ఓటర్ల నుంచి 471 మిలియన్ల వరకు చేరింది. పురుష (ఓ.ని) ఓటర్ల కన్నా ఐదు శాతం ఎక్కువగా నమోదైంది. ఇందులో 8.5 మిలియన్ల మంది కొత్తగా ఓటు హక్కు పొందారు. అలాగే ప్రతి వెయ్యి మందు పురుష ఓటర్లకు మహిళల సంఖ్య కూడా పెరిగింది. 926 మహిళల నుంచి 948 వరకు చేరింది. ఇలా దేశంలో మహిళల ఓటర్ల సంఖ్య పెరగడం నిశ్శబ్ద విప్లవంగా విశ్లేషకులు పరిగణి స్తున్నారు. 2014, 2019లో కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడేందుకు మహిళల ఓటర్లు ముఖ్య పాత్ర పోషించారు. ఈ విషయాన్ని యాక్సిస్ మై ఇండియా సర్వే సంస్థ తెలిపింది. 2019లో బీజేపీకి 46 శాతం మహిళలు ఓటు వేశారు. అదే పురుషుల ఓటు శాతం 44 శాతంగా ఉంది. అలా మోదీ ప్రభుత్వం మరోసారి ఏర్పడేందుకు మహిళలు వెన్నెముకగా నిలిచారని చెప్పొచ్చు.

# ప్రధాని నరేంద్ర మోదీ ముఖంలో భయం

**- ఓటమి భయంలో బిజెపి నేతలు - మీడియా సమావేశంలో మంత్రి పొన్నం**



**కరీంనగర్,మే11:** ఎన్నికల వేళ ప్రధాని నరేంద్ర మోదీ ముఖంలో భయం కనిపిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఓటమి భయంలో బిజెపి నేతలు ఉన్నారని అన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావే శంలో ఆయన మాట్లాడారు. పార్టీ నాయకులతో కలిసి కరీంనగర్‌లో మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడారు. అర్బన్ టెర్రరిజంపై ప్రధాని వ్యాఖ్యలు సరికాదన్నారు. విభజన హామీలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని ఆరోపించారు. లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ పార్టీ పని చేస్తోందన్నారు. దేశంలో కాంగ్రెస్ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని చెప్పారు. ప్రధాని మాటలు విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉన్నాయని ఆరోపించారు. గత 10 ఏళ్లుగా కరీంనగర్‌కు కేంద్ర ప్రభుత్వం గాడిద గుడ్డు ఇచ్చిందని ఎద్దేవా చేశారు. 'ప్రసాద్' పథకం కింద వేములవాడ ఆలయానికి నిధులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఇక్కడ ఒక్క విద్యాసంస్థనూ ఏర్పాటు చేయలేదని పొన్నం ప్రభాకర్ విమర్శించారు. పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ గ్రాఫ్ పడిపోయిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రధాని మోదీ పదేండ్ల పాలనలో దేశంలో శాంతి లేదని విమర్శించారు. దేశ సంపదను కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు ఎందుకు పంపిణీ చేస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో అన్ని మతాలు, వర్గాలకు స్వేచ్ఛ ఉంటుందన్నారు. ప్రధాని మోదీ మాటలు చాలా అభ్యంతరకరంగా ఉన్నాయన్నారు.

# ఎక్కువ ఎంపిలు గెలిపిస్తే కెసిఆర్‌దే రాజ్యం

### - పార్లమెంటులో మన గళం వినిపించాలి - హుజూరాబాద్ ప్రచారంలో కెటిఆర్ పిలుపు



**కరీంనగర్,మే11:** తెలంగాణ కోసం కొట్లాడేటోళ్లు పార్లమెంటులో ఉండాలని, మన గళం వినిపించాలంటే బిఆర్ఎస్ ఎంపిలు గెలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కరీంనగర్ నుంచి బి. వినోద్‌ను గెలిపిస్తే గట్టిగా కొట్లాడుతాడని అన్నారు. అలాగే బిఆర్ఎస్ ఎంపిలు ఎక్కువమంది గెలిస్తే మళ్లీ కెసిఆర్ రాజ్యం వస్తుందని అన్నారు. ఇప్పుడు పదేండ్ల నిజం కేసీఆర్ పాలన, పదేండ్ల విషం బీజేపీ పాలన.. 150 రోజుల అబద్ధం రేవంత్ రెడ్డి పాలన మధ్య పోటీ జరుగుతోందని కేటీఆర్ అన్నారు. గత పదేండ్లలో బీజేపీ ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఐదేండ్లలో బండి సంజయ్ గల్లీలో, ఢిల్లీలో ఎక్కడైనా కనిపించారా అని ప్రశ్నించారు. కరీంనగర్ అభివృద్ధికి బండి సంజయ్ కేంద్ర నిధులు తీసుకొచ్చారా అని నిలదీశారు. ప్రజల తరఫున పార్లమెంటులో గళం విప్పిన నాయకుడు వినోద్ కుమార్ అని చెప్పారు. బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌కు మద్దతుగా హుజూరాబాద్‌లో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. అమిత్‌షా చెప్పులు మోయడం తప్ప సంజయ్ ఒక్కపనైనా చేశారా అని ఎద్దేవా చేశారు. కేంద్ర నిధులు రాబట్టే సత్తా వినోద్‌కు ఉందని తెలిపారు.కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ పై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. మత పిచ్చి ఉన్నోడు..ఎంపీగా అవసరమా? అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పదేళ్ల బీజేపీ పాలనలో ఒక్క అభివృద్ధి కూడా జరగలేదన్నారు. పదేళ్ళలో 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను మోసం చేసిందని మండిపడ్డారు. మే11వ తేదీ శనివారం హుజురాబాద్ లో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు.అయోధ్య గుడి కట్టినం ఓటయ్యాలని బీజేపీ నాయకులు అంటున్నారని.. మరి, కేసీఆర్ కూడా యాదాద్రి గుడి, ఆధునిక గుడులు, కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని కేటీఆర్ చెప్పారు. హ్యాండ్లూమ్, పవర్ లూం బోర్డులను రద్దు చేశారని విమర్శించారు. రాశిక్ రెడ్డి కోడిగిత్త లాగా అసెంబ్లీలో రేవంత్ రెడ్డికి చెమటలు పెట్టిస్తున్నాడని.. బండి ఏం పీకాడు.. అమిత్ షా చెప్పులు మోసుడు తప్ప అని దుయ్యబట్టారు. 5ఏళ్లు గాలి తిరుగులు తిరిగినోడు, మతం పేరు మీద మ్యాజిక్ లు చేసేటోళ్లు ఎంపీగా అవసరమా? అని ప్రశ్నించారు. ఎన్నికల్లో10 నుంచి 12 ఎంపీలను గెలిపిస్తే.. 6 నెలల్లో రాష్ట్ర రాజకీయాలను శాసిస్తామని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ పాలన ఎలా ఉంది.. కాంగ్రెస్ పాలన ఎలా ఉందో ప్రజలు గమనించాలన్నారు. ప్రలోభాలకు ప్రజలు లొంగవద్దని కోరారు. ఆరు గ్యారంటీల హామీ నెరవేర్చారా అని ప్రశ్నించారు. రూ.500 బోనస్ ఇస్తామన్న రేవంత్ హామీ ఏమైందని నిలదీశారు. రూ.2 లక్షల రుణమాఫీ అయ్యిందా.. తులం బంగారం వచ్చిందా అని అడిగారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న హామీ ఏమైందన్నారు. కేంద్రంలో ఉన్న సవతి తల్లిపై పోరాటం చేయాలని, అలా పోరాడే వ్యక్తులే పార్లమెంటుకు వెళ్లాలని చెప్పారు. పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలు ఉంటేనే తెలంగాణకు రక్ష అని వినోద్ కుమార్ అన్నారు. హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేసేందుకు కేంద్రం కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. మోదీతో కలిసి చంద్రబాబు, రేవంత్‌రెడ్డిలు హైదరాబాద్‌పై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. దక్షిణ కాశీ వేములవాడ ఆలయ అభివృద్ధికి మోదీ ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. తెలంగాణ సమస్యలపై కేంద్రంతో మాట్లాడని ఎంపీ బండి సంజయ్ అవసరమా అని ప్రశ్నించారు. కేసీఆర్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో వినోద్ కుమార్,హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిలు కూడా పాల్గొన్నారు.

# ప్రమాదంలో వ్యాన్ బోల్తా

### - బయటపడ్డ 7కోట్ల నోట్ల కట్టలు - గుర్తించి స్వాధీనం చేసుకున్న అధికారులు



**విజయవాడ,మే11:** ప్రమాదంలో వ్యాను బోల్తాపడింది.. నోట్ల కట్టలూ బయటపడ్డాయి..! శనివారం హైదరాబాదు నుండి మండపేట కెమికల్ ఫ్యాక్టరీకు వెళుతున్న వ్యానును, నల్లజర్ల మండలం అనంతపల్లి ఎర్ర కాలువ వద్ద వెనుక నుండి లారీ ఢకొట్టడంతో వ్యాన్ తిరగబడింది. ఈ ప్రమాదంలో వ్యాన్‌లోని కెమికల్ బస్తాలన్నీ చెల్లా చెదురుగా పడిపోవడంతో కెమికల్ పొడి బస్తాల మధ్య ఏడు అట్ట పెట్టెలు బయటపడ్డాయి. ప్రమాద ఘటన జరిగిన కొద్ది నిమిషాల్లో స్థానిక సిఐ, దుర్గాప్రసాద్ ఘటనా స్థలానికి చేరుకుని బాక్సులను దగ్గరలో ఉన్న టోల్ ప్లాజా పరిపాలన భవనం వద్ద సీసీ కెమెరాల మధ్య అత్యంత కట్టుదిట్టమైన భద్రతలో తెరిచి చూశారు. వాటిలో రూ.500, రూ.200, రూ.100 నోట్ల కట్టలు కనిపించాయి. దీంతో స్థానిక ఎంపీడీవో నరేష్ కుమార్ ఐటి అధికారుల సమక్షంలో లెక్కింపు చేయగా, ఒక్కొక్క బాక్సులో కోటి రూపాయల చొప్పున ఏడు కోట్ల రూపాయల నగదు ఉన్నటళట్లు డి.ఎస్.పి రామారావు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల వేళ భారీగా అక్రమ నగదు బయటపడుతోంది. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు కొందరు డబ్బును అక్రమంగా తరలిస్తున్నారు. తాజాగా, ఓ ప్రమాదంలో వాహనం బోల్తా పడగా.. తవుడు బస్తాల మధ్య అట్ట పె÷–టటెల్లో నగదును చూసిన స్థానికులు ఒక్కసారిగా షాకయ్యారు. ఈ ఘటన తూర్పుగోదావరి జిల్లాలో జరిగింది. నల్లజర్ల మండలం అనంతపల్లి వద్ద ఓ లారీ ఢీకొని టాటా ఏస్ వాహనం బోల్తా పడింది. ఆ వాహనంలో తవుడు బస్తాల మధ్యలో 7 బాక్సుల్లో నగదు బయటపడింది. దీన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకుని నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న నగదు మొత్తం రూ.7 కోట్లు ఉన్నట్లు సమాచారం. ఈ వాహనం విజయవాడ నుంచి విశాఖ వైపు వెళుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని తెలిపారు. ప్రమాదంలో టాటా ఏస్ వాహనం డ్రైవర్ కు గాయాలు కాగా.. అతన్ని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ నగదుపై మరింత సమాచారం ఆరా తీస్తున్నారు.

# అధికారంలోకి రాగానే ఎపికి ప్రత్యేకహోదా

### - పోలవరం,కడప స్టీల్ ఫ్యాక్టరీ పూర్తి చేస్తాం - ప్రత్యేకహోదా కోసం పనిచేయని జగన్, చంద్రబాబు - బిజెపికి ఎ, బి టీమ్‌లుగా పనిచేస్తున్న టిడిపి, వైసిపి

### - కడప నుంచి షర్మిలను పార్లమెంట్‌కు పంపాలి - వైఎస్ పాదయాత్ర స్ఫూర్తితోనే జోడోయాత్ర చేపట్టా - కడప ఎన్నికల ప్రచారంలో రాహుల గాంధీ వెల్లడి



**కడప,మే11:** కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏపీకి తాము హామీ ఇచ్చిన విధంగా ప్రత్యేక హోదా ఇస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. విభజన హామీల అమలుకు కాంగ్రెస్ కట్టుబడ ఇపనిచేస్తుందని అన్నారు. కడప బహిరంగ సభలో మాట్లాడిన రాహుల్.. బీజేపీ బీ టీం చంద్రబాబు, పవన్, జగన్ బీజేపీ బీ టీం అని విమర్శించారు. జగన్ ఏనాడు కేంద్రాన్ని ఏ విషయంలోనూ ప్రశ్నించ లేదన్నారు. ఈ పదేళ్లలో ఏపీకి ప్రత్యేక హోదా ఎందుకు రాలేదని ప్రశ్నించారు. పోలవరం ఎందుకు పూర్తి కాలేదన్నారు. కేంద్రంలోకి అధికారంలోకి రాగానే కడప స్టీల్ ఫ్యాక్టరీ, పోలవరం పూర్తి చేస్తామని చెప్పారు. ప్రతి ఏడాది మహిళలకు లక్ష రూపాయలు ఇస్తామన్నారు. రైతురుణమాఫీ,రైతులకు కనీస మద్దతు , 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు,ఉపాధి కూలీ రూ.400 కు పెంచుతామని హామీ ఇచ్చారు. అంగన్ వాడీల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పారు. సీబీఐ చార్జ్ షీట్ లో వైఎస్సార్ పేరును కాంగ్రెస్ చేర్చలేదన్నారు. హస్తం, వైఎస్సార్ ఒక్కటేనన్నారు. కాంగ్రెస్, వైఎస్సార్ ఆలోచనలకు వ్యతిరేకంగా పనిచేయబోదన్నారు. రాజశేఖర్ యాత్ర స్ఫూర్తితోనే తాను యాత్ర చేశానని చెప్పారు. తన తండ్రికి వైఎస్సార్ మంచి స్నేహితుడు. రాజశేఖర్ రెడ్డిని చూస్తూ పెరిగిన, పాదయాత్రతో పేదల కష్టాలను చూశా. పాదయాత్రలో పేదలకు దగ్గరయ్యా. రాజశేఖర్ రెడ్డి పాలన దేశానికే ఆదర్శం. ఉమ్మడి ఏపీలో వైఎస్సార్ సేవలు మరువలేమన్నారు. మోదీ రాజ్యాంగాన్నినాశనం చేయాలని చూస్తుండని రాహుల్ విమర్శించారు. పేదలకు హక్కులు లభించేది రాజ్యాంగం వల్లేనని చెప్పారు. భారత రాజ్యాంగాన్ని మోదీ కాదు ప్రపంచంలో ఎవరూ మార్చలేరన్నారు. షర్మిల పార్లమెంట్ లో ఉండాలి.. షర్మిల నా చెల్లెలు, లోక్ సభకు పంపించాలి. ఏపీ ప్రజల ఆలోచనను ఢిల్లీ పార్లమెంట్ లో వినిపిస్తుంది. షర్మిలను సీబీఐ, ఈడీ ఏం చెయ్యలేదని చెప్పారు.సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏపీసీసీ అధ్యక్షురాలు, ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిల శనివారం కడపలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్ఆర్ పాదయాత్ర తన భారత్ జోడో యాత్రకు స్ఫూర్తి అని, పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలను..నేరుగా తెలుసుకోవచ్చునని వైఎస్ఆర్ తనతో చెప్పేవారని అన్నారు. తన తండ్రి రాజీవ్‌గాంధీ , వైఎస్ఆర్ సోదరుల్లా ఉండేవారని వ్యాఖ్యానించారు. వైఎస్ఆర్ ఏపీకే కాదు.. దేశానికే దారి చూపించారని కొనియాడారు.

# కాంగ్రెస్ కొన్ని తప్పులు చేసింది

**లక్నో,మే11:** కాంగ్రెస్ కొన్ని తప్పులు చేసిందని, వాటిని సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉందని రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికలు కొనసాగుతున్న నేపథ్యంలో ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చకు దారి తీశాయి. త్వరలోనే కాంగ్రెస్ వైఖరి మారుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుత రాజకీయాలకు అనుగుణంగా పార్టీలో మార్పులు చేర్పులు చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. లఖ్నోలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో రాజ్యాంగం గురించీ మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాతలు కోరుకుంటున్న స్థాయిలో ఇది ప్రజలకు ఉపకరించడం లేదని అన్నారు. కుల వ్యవస్థ, రిజర్వేషన్‌ల ప్రస్తావనా తీసుకొచ్చారు. పుట్టక ముందే వాళ్ల భవిష్యత్ ఏంటో నిర్ణయించే ఆలోచనా విధానం పెరిగిపోతోందని, వాళ్లు ఏం చేయగలరో ఏం చేయలేరో ముందే డిసైడ్ చేసేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు రాహుల్ గాంధీ. పదవుల కోసం వెంపర్లాడే నేతలు ఎప్పటికీ రియాల్టీ ఏంటో అర్థం చేసుకోలేరని మండి పడ్డారు రాహుల్ గాంధీ. కనీసం ఎదుటి వాళ్లలో ఎంత సత్తా ఉన్నదీ అర్థం చేసుకోలేరని మండి పడ్డారు. 'కాంగ్రెస్ కొన్ని తప్పులు చేసింది. వాటిని సరిదిద్దుకోవాల్సి ఉంది. ప్రస్తుత రాజకీయాలకు అనుగుణంగా పార్టీ విధానంలో మార్పులు చేర్పులు

## పోలీసులు వెంబడిస్తున్నారన్న భయం

### లేపాక్షిలో నోట్ల కట్టలు వదిలేసిన దుండగులు

**ఈ ఘటనపై అధికారకి సమచారం కోసం విచారణ**

**హిందూపురం,మే11:** శ్రీ సత్యసాయి జిల్లా లేపాక్షిలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు నడిరోడ్డుపైనే పడేశారు. తమను పోలీసులు వెంబడిస్తున్నారనే భయంతో రహదారిపైనే దాదాపు రూ.2 కోట్ల డబ్బును వదిలేసి వెళ్లినట్లు తెలుస్తోంది. ఒక్కసారిగా పోలీస్ సైరన్ వినిపించడంతో ఇళ్ల ముందు డబ్బు సంచులు పడేసి వెళ్లిపోయినట్లు సమాచారం. ఈ నగదు హిందూపురానికి తరలిస్తున్నట్లు తెలుస్తోంది. కొంతసేపటి తర్వాత వచ్చి చూడగా దాదాపు రూ.40 లక్షలు మాయమైనట్లు గుర్తించారు. అయితే, అక్కడి వారిని విచారించి లాభం లేక మిగిలిన డబ్బులతో వారు వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై అధికారిక సమాచారం లేదు. ఎన్నికల వేళ కొన్ని చోట్ల కొందరు కొత్త పద్ధతుల్లో ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారు. కేవలం నగదు పంపిణీయే కాకుండా.. ఎవరికీ అనుమానం రాకుండా వారికి టోకెన్లు ఇచ్చి తాయిలాలు అందిస్తున్నట్లు తెలుస్తోంది. ఒంగోలు నియోజకవర్గంలో ఓటర్లకు రూ.10, మహిళలకు రూ.50 నోట్లు టోకెన్లుగా ఇస్తున్నట్లు సమాచారం. షాపులకు వెళ్లి వీటిని చూపిస్తే రూ.10కు క్వార్టర్ మద్యం బాటిల్, రూ.50కు బియ్యం బస్తాలు అందిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ సమాచారం అందుకున్న ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు తనిఖీలు చేపట్టగా.. ఓ గోదాంలో 3 లారీల బియ్య బస్తాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే, ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేసిన పోలీసులు, ఎన్నికల అధికారులు సమన్వయంతో సోదాలు నిర్వహిస్తున్నారు. కొన్నిచోట్లు భారీగా అక్రమ నగదు స్వాధీనం చేసుకున్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎన్నికల అధికారులు హెచ్చరిస్తున్నారు. ఓటర్లు ప్రలోభాలకు గురి కాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించు కోవాలని సూచిస్తున్నారు.

## ఏదైనా గుర్తింపు కార్డు ఉంటే చాలు

### ఓటేయడానికి అర్హులని తేల్చిన ఇసి

**అమరావతి,మే11:** ఓటరు గుర్తింపు కార్డు ద్వారా ఓటేయడనాకి అవకాశం ఉన్నా..అది లేకున్నా పలు గుర్తింపు కార్డులు చూపి ఓటేయవచ్చని అధికారులు తెలిపారు. ఒకవేళ ఓటరు గుర్తింపు కార్డు లేనివారు ప్రత్యామ్నాయంగా 11 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని చూపి ఓటు వేయొచ్చు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఓటరు జాబితాలో పేరు ఉన్నవారు ఓటు వేసే అధికారం ఉన్నప్పటికీ, ఆ పేరు గల వ్యక్తిని తానేనని నిరూపించుకోవాల్సి ఉంటుంది. అందుకోసం ఎన్నికల సంఘం ఓటు నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఓటరు గుర్తింపు కార్డును అందజేస్తుంది. ఆ గుర్తింపు కార్డుతో ఓటు వేయాలి. ఓటరు గుర్తింపు కార్డు లేనివారు ప్రత్యామ్నాయంగా 11 రకాల గుర్తింపు కార్డులు చూపి ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. 1. పాస్‌పోర్టు 2. డ్రైవింగ్ లైసెన్స్ 3. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్‌యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు ఉద్యోగులకు జారీ చేసిన ఫొటోతో కూడిన సర్వీసు గుర్తింపు కార్డులు, 4. బ్యాంకులు జారీ చేసిన పాస్ పుస్తకం, తపాలా కార్యాలయాలు జారీ చేసిన ఫొటో ఉన్న పాస్ పుస్తకాలు, 5. పాన్‌కార్డు, 6. ఎన్‌పీఆర్ కింద ఆర్‌జీఐ జారీ చేసిన స్మార్ట్ కార్డు, 7. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు, 8. కార్మిక మంత్రిత్వశాఖ పథకం కింద జారీ చేసిన ఆరోగ్యబీమా స్మార్ట్ కార్డు, 9. ఫొటోతో కూడిన పింఛను పత్రం, 10. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు, 11. ఆధార్‌కార్డు చూపించి ఓటు వేయవచ్చు.

## మైనర్ బాలిక పెళ్లిని అడ్డుకున్న అధికారులు

### ఆగ్రహంతో బాలిక తల నరికి చంపిన వరుడు

**బెంగళూరు,మే11:** నిశ్చితార్థం చేసుకుంటున్న అమ్మాయి మైనర్ బాలిక కావడంతో ప్రభుత్వ అధికారులు నిశ్చితార్థాన్ని అడ్డుకున్నారు. దీనిని జీర్ణించుకోలేకపోయిన వరుడు ఆమెను నరికి చంపాడు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొడుగు జిల్లాలోని సూర్లబ్బి గ్రామానికి చెందిన మీనా (16)తో స్థానికుడైన ప్రకాశ్ (32)కు వివాహం చేయాలని ఇరు కుటుంబాల సభ్యులు నిర్ణయించారు. గురువారం నిశ్చితార్థం జరగాల్సి ఉండగా, బాలికకు ఈ పెళ్లి ఇష్టం లేదు. తనకు పరిచయం ఉన్నవారి ద్వారా మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారులకు సమాచారం అందించింది. వెంటనే బాలిక ఇంటికి చేరుకున్న అధికారులు నిశ్చితార్థాన్ని అడ్డుకున్నారు. బాల్య వివాహం నేరమని ఆమె తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. దీంతో ప్రకాశ్ ఆగ్రహంతో ఊగిపోతూ ఆమె ఇంటికి వెళ్లి మీనా తల్లిదండ్రులపై దాడి చేశాడు. ఆపై మీనాను అటవీ ప్రాంతంలోకి లాక్కెళ్లి తల నరికి హత్య చేశాడు. మొండాన్ని అక్కడే వదిలేసి పరారయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. బాలికను హత్యచేసిన ప్రాంతానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఓ చెట్టుకు ఉరేసుకుని ప్రకాశ్ కనిపించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రీ లాంచ్ ఆఫర్ పేరుతో

## రూ. 15 కోట్లకు టోకరా

**రేణిగుంటకు చెందిన వ్యక్తి అరెస్ట్**

హైదరాబాద్,మే11: ప్రీ లాంచ్ ఆఫర్ పేరుతో రూ. 15 కోట్ల మేర కాజేసిన మోసగాడిని సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం అధికారులు అరెస్ట్ చేశారు. ఏపీలోని చిత్తూరు రేణిగుంటకు చెందిన ఒబిలి పాపన్నగారి రామచంద్రారెడ్డి మాదాపూర్‌లో ఉంటున్నాడు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం వెంకటాపురం గ్రామ పరిధిలో 200 ఎకరాల్లో ఓ వెంచర్‌ను ఏర్పాటు చేశామని ప్రచారం చేసుకున్నాడు. అనుమతి లేకుండా లేఔట్‌లు వేసి, ప్రీ లాంచ్ పేరుతో విక్రయాలు ప్రారంభించాడు. ఈ వెంచర్‌కు సమీపంలోనే ఐటీ కారిడార్, రీజనల్ రింగ్ రోడ్ వస్తున్నాయని, ఫలితంగా భూమిరేట్లు పెరుగుతాయని ప్రచారం చేసుకున్నాడు.
అంతేకాకుండా తమ సంస్థలో పెట్టుబడి పెట్టిన వారికి నెలనెలా వడ్డీ చెల్లిస్తామని కొంతమంది నుంచి డబ్బులు వసూలు చేశాడు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు తిరిగి అమ్మాలనుకుంటే చదరపు గజానికి రూ.10 వేల చొప్పున చెల్లిస్తానని కూడా నమ్మబలికాడు. ఇతను మరో ప్రాపర్టీస్ ఎండీ వీబీ గుప్తా, ఇతర మార్కెటింగ్ ఏజెంట్లతో కలిసి దాదాపు 50మందిని మోసం చేసి రూ.15 కోట్లు వసూలు చేశాడు. గడిచిన మూడేళ్లుగా వెంచర్‌లో అమ్మకాలు చేసినప్పటికీ ఎవరికీ డబ్బు ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం పోలీసులు నిందితుడు ఒబిలి పాపన్నగారి రామచంద్రారెడ్డిని అరెస్ట్ చేశారు.


## కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్‌దే విజయం

### ప్రచారంలో పాల్గొన ఎమ్మెల్యే మర్రి

**హైదరాబాద్,మే11:**కాంగ్రెస్ పార్టీ ఎన్ని డబ్బులు పంచినా, ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా కంటోన్మెంట్ ఉప ఎన్నికలో విజయం బీఆర్ఎస్ అభ్యర్థి నివేదితదేనని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. కంటోన్మెంట్ ఎన్నికలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత గెలుపుకోసం శనివారం మర్రి రాజశేఖర్‌రెడ్డి కంటోన్మెంట్‌లో నివేదితతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం బోయినపల్లి సౌజన్యకాలనీలోని బీఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో ఉప ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితతో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు అనితాప్రభాకర్, నళిని కిరణ్, పాండుయాదవ్, భాగ్యశ్రీ శ్యామ్‌కుమార్, లోకనాథం, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప హరికృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆకుల హరి, నర్సింహ ముదిరాజ్, వార్డు బీఆర్ఎస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, మహిళానేతలు, పాల్గొన్నారు.

# అంతా ఓటేయడానికి వెళ్లారా


## ఎవరు గెలిస్తే నాకేంటి అంటున్న నాగ్ అశ్విన్



ప్రభాస్ హీరోగా దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న భారీ బ్జడెట్ చిత్రం 'కల్కి 2898 ఏడీ'. ఈ సినిమా నిర్మాత స్వప్నదత్ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ సరదా పోస్ట్‌లు పెడుతుంటారు. తాజాగా 'కరెంట్ ఎఫైర్స్ ఆఫ్ వైజయంతి' అంటూ నాగ్ అశ్విన్‌కు తనకు మధ్య జరిగిన సరదా సంభాషణను ఇన్‌స్టాలో రాసుకొచ్చారు. 'కల్కి' సీజీ వర్క్ చేస్తున్న వారంతా ఓటువేయడానికి హైదరాబాద్ నుంచి వాళ్ల ఊర్లకు వెళ్లారు ఇప్పుడెలా' అని నాగ్ అశ్విన్ అనగా.. 'ఎవరు గెలుస్తారేంటి' అని స్వప్న అడిగారు. దానికి ఆయన సరదాగా బదులిస్తూ..'ఎవరు గెలిస్తే నాకెందుకండీ.. నా సీజీ షాట్స్ ఎప్పుడు వస్తాయో అని నేను ఎదురుచూస్తున్నా' అన్నారు. దీంతో 'కల్కి' గ్రాఫిక్స్ వర్క్ ఇంకా పెండింగ్‌లో ఉన్నట్లు అర్థమవుతోంది. మరోవైపు ఈ చిత్రాన్ని జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈలోగా వర్క్ అంతా పూర్తి చేయాలని మూవీ యూనిట్ ప్రయత్నిస్తుంది. భారీ బడ్జెట్‌తో సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో ఇది తెరకెక్కుతోంది. ఇందులో పలు భాషలకు చెందిన అగ్ర నటీనటులు భాగం కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రభాస్‌కు జోడిగా దీపికా పదుకొణె నటిస్తుండగా.. దిశా పటానీ, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. దీని కాన్సెప్ట్ గురించి దర్శకుడు ఒక సందర్భంలో మాట్లాడుతూ..'మహాభారతంతో మొదలై.. క్రీస్తుశకం 2898లో పూర్తయ్యే కథ ఇది. మొత్తం ఆరు వేల ఏళ్ల వ్యవధిలో ఈ కథ విస్తరించి ఉంటుంది. గతం, భవిష్యత్తుతో ముడిపడిన కథ కాబట్టి అందుకు తగ్గట్టుగా ఆయా ప్రపంచాల్ని సృష్టించడానికి ప్రయత్నించాం' అన్నారు.


# గబ్బర్ సింగ్ కథపై ఆసక్తి చూపని పవన్

## ఆనాటి స్మృతులు నెమరేసుకున్న నటుడు



టాలీవుడ్‌లో ఓ ట్రెండ్ సెట్ చేసిన చిత్రం 'గబ్బర్ సింగ్' . మండుటెండలో బాక్సాఫీసు వద్ద కురిపించింది వసూళ్ల వర్షం. 'నాక్కొంచెం తిక్కుంది.. కానీ దానికో లెక్కుంది' అంటూ పవన్ కల్యాణ్ మాటల తూటాలు పేలుస్తుంటే ఉప్పొంగిపోయింది అభిమానగణం. ఈ హంగామాకు 12 ఏళ్లు. 2012 మే 11న విడుదలైంది సినిమా. మరి, ఈ సూపర్‌హిట్ మూవీలో నటించేందుకు పవన్ ముందుగా ఆసక్తి చూపించలేదనే సంగతి మీకు తెలుసా..? పవన్ అప్పట్లో తెర వెనుక విశేషాలు పంచుకున్నారు. 'గబ్బర్ సింగ్' చిత్రాన్ని తప్పని పరిస్థితుల్లో చేయాల్సి వచ్చిందని పవన్ తెలిపారు. 'దబాంగ్' రీమేక్ నేను చేస్తే బాగుంటుందంటూ ఆ చిత్రం విడుదలైన 2– 3 నెలల తర్వాత నాకు చూపించారు. అది చూశాక ఇలాంటి సినిమాలో నేనెలా నటించాలో నాకు అర్థం కాలేదు. ఈ చిత్ర కథనమంతా సల్మాన్‌ఖాన్ వ్యక్తిత్వానికి తగ్గట్టుగా ఉంటుంది. చాలా సినిమాల్లో చూపించినట్టు ఇందులోనూ తల్లి, కొడుకు కథే కదా.. కొత్తదనం ఏముంది..? అని అనిపించి, నేను చేయలేనన్నా. కానీ, కొన్ని రోజుల తర్వాత తక్కువ బడ్జెట్‌లో త్వరగా పూర్తయ్యే ఓ చిత్రం చేయాలని నిర్ణయించుకున్నా. అదే సమయంలో 'దబాంగ్' గుర్తొచ్చి మరోసారి చూశా. ఆ రీమేక్‌లో నటించేందుకు సిద్ధమయ్యా. ఈ చిత్రంలోని పోలీసు (కథానాయకుడు) పాత్ర ఎలా ఉండాలో నేనే డిసైడ్ చేశా. ఇందులో హీరో తన వృత్తి పట్ల నిబద్ధతతో ఉంటాడు. కానీ, డ్రెస్సింగ్ స్టైల్, వ్యవహార శైలి చాలా విభిన్నంగా ఉంటాయి. 'గుడుంబా శంకర్'లోని ఓ సన్నివేశంలో నేను చేసిన పోలీసు పాత్రను ఇందుకు స్ఫూర్తిగా తీసుకున్నా' అని పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ సినిమాలోని నా పాత్ర పేరు వెంకటరత్నం నాయుడు అయినా అందరూ 'గబ్బర్ సింగ్' అంటుంటారు. ఈ పేరు పెట్టడానికి కారణం.. ఒకప్పుడు ఓల్డ్ సిటీలో ఉన్న ఓ పోలీసు అధికారి. అప్పట్లో అందరూ ఆయన్ను గబ్బర్ సింగ్ అని పిలిచేవారు. ఆయన్ను నేను చూశా. కానీ, పరిచయం లేదు. ఆ పేరు నాకు చాలా నచ్చింది. అలా ఈ చిత్రంలోని పోలీసు పాత్ర చూశాక దానికి 'గబ్బర్ సింగ్' పేరైతేనే సరిపోతుందని ఫిక్స్ అయ్యా అని వివరించారు. ఈ చిత్రంలోని ఓ సీన్‌లో పవన్ స్థానంలో దర్శకుడు హరీశ్ శంకర్ కనిపించారనే విషయం చాలామందికి తెలియకపోవచ్చు. ప్రత్యేక గీతం 'కెవ్వుకేక' పూర్తవగానే చెక్ పోస్ట్ చిత్రీకరించిన సీన్ ఒకటుంది. రెప్పపాటు కాలం కనిపించే ఆ షాట్‌లోనే హరీశ్ కనిపిస్తారు. తీక్షణంగా పరిశీలిస్తేనేగానీ అక్కడుంది పవనా, హరీశా? అని గుర్తించలేం. అంతగా మాయచేశారు. సినిమా విజయంలో సంగీతం ప్రధాన పాత్ర పోషిస్తుందనడానికి 'గబ్బర్ సింగ్' చక్కని ఉదాహరణ. దేవిశ్రీ ప్రసాద్ అందించిన మ్యూజిక్ ఇప్పటికీ మ్యాజిక్ చేస్తూనే ఉంటుంది. అప్పటికి వరుస పరాజయాల్లో ఉన్న శ్రుతి హాసన్‌ను హీరోయిన్‌గా ఓకే చేసి, పవన్ ఆమె కెరీర్‌ని టర్న్ చేశారు. ఈ సినిమా కంటే ముందు పవన్‌కు హరీశ్ ఓ స్టోరీ చెప్పారు. దానికి 'రొమాంటిక్ రిషి' అనే పేరు అనుకున్నారు. అదే రవితేజ హీరోగా వచ్చిన 'మిరపకాయ్'. రూ. 30 కోట్ల బ్జడెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా భారీ వసూళ్లను సొంతం చేసుకుంది. ఈ చిత్రం 306 కేంద్రాల్లో 50 రోజులకుపైగా, 65 కేంద్రాల్లో 100 రోజులకుపైగా ప్రదర్శితమై, రికార్డు నెలకొల్పింది.

# ప్రభాస్ ప్రేమకథా చిత్రమ్



గడిచిన కొన్నేళ్లల్లో ప్రభాస్ సరైన ప్రేమకథలో నటించలేదు. అన్ని యాక్షన్ తరహా చిత్రాలే. ఇప్పుడు ప్రేమకథకి ముహూర్తం కుదిరింది. జులై నుంచే ఆయన కొత్త ప్రేమాయణం మొదలు పెట్టనున్నారు. ప్రస్తుతం కల్కి 2898 ఎడి', 'సలార్ 2' 'రాజాసాబ్' చిత్రాలతోపాటు కన్నప్పలో అతిథి పాత్రలో కనిపించనున్నారు. వీటితోపాటు ఓ లవ్‌స్టోరీ చేయడానికి ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. హను రాఘవపూడి దర్శకత్వంలో.. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ సినిమాని నిర్మిస్తోంది. ఇప్పటికే స్క్రిప్ట్ పక్కాగా సిద్ధమైనట్టు సినీ తెలిసింది. ప్రేమ ప్రధానంగా సాగే పీరియాడిక్ యాక్షన్ కథతో ఈ చిత్రం ఉండబోతున్నట్టు సమాచారం. 'సీతారామం' తర్వాత హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. కథానాయిక ఎంపిక ప్రక్రియ జరుగుతోంది. మరో పక్క మ్యూజిక్ సిట్టింగ్స్ కూడా జరుగుతున్నాయని సమాచారం. ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న 'కల్కి 2898 ఎ.డి' జూన్ 27న విడుదల కానుంది.

# సీత ప్రయాణం కృష్ణతో..



రోజా, ఖుషి, దినేష్ ప్రధాన పాత్రధారులుగా దేవేందర్ దర్శకత్వంలో, రోజా భారతి నిర్మిస్తున్న చిత్రం 'సీత ప్రయాణం కృష్ణతో'. ఈ సినిమా షూటింగ్ శనివారం హైదరాబాద్‌లో మొదలైంది. ముహూర్తపు సన్నివేశానికి దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్ కెమెరా స్విచాన్ చేయగా, దాసరి మారుతి క్లాప్ కొట్టారు.తదనంతరం సినిమా పోస్టర్‌ని కూడా విడుదల చేసి చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు అందించారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలమండలి కార్యదర్శి టి.ప్రసన్నకుమార్, దర్శకుడు వేణు ఉడుగుల, రచయిత డార్లింగ్ స్వామి, రుద్రాపట్ల వేణుగోపాల్, రామ్ రావిపల్లి తదితరులు పాల్గొన్నారు. ఖుషి టాకీస్ పతాకంపై ఈ చిత్రం తెరకెక్కనుంది.

# బాహుబలి..యానిమేటెడ్ సీరిస్

## ప్రత్యేక వీఇయో సందేశం ఇచ్చిన రాజమౌళి




భారత సినిమా స్థాయిని పెంచిన 'బాహుబలి' తాజాగా యానిమేటెడ్ సిరీస్‌గా ఓటీటీ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. మే 17 నుంచి డిస్నీహాట్‌స్టార్ వేదికగా ఇది ప్రసారం కానుంది. ఈ సందర్భంగా రాజమౌళిఇన్‌స్టా వేదికగా ఓ ప్రత్యేక వీడియో విడుదల చేసి అభిమానులకు సందేశమిచ్చారు.'బాహుబలి సిరీస్‌ను ఇంకా కొనసాగించండి అని ఎన్నోమంది అభిమానులు అడిగారు. వారందరి కోసం 'బాహుబలి: క్రౌన్ ఆఫ్ బ్లడ్'ని రూపొందించడం చాలా సంతోషంగా ఉంది. ది లెజెండ్ ఆఫ్ హనుమాన్‌కు పనిచేసిన గ్రాఫిక్ ఇండియాతో కలిసి దీన్ని రూపొందించాం. 9 ఎపిసోడ్‌లతో ఈ సిరీస్ మీ ముందుకు వస్తోంది. అందరూ చూసి ఎంజాయ్ చేయండి. మీ అందరికీ ఇది నచ్చుతుందని ఆశిస్తున్నా' అని చెప్పారు. ఈ సిరీస్ తెలుగుతో పాటు మరో ఆరు భాషల్లో అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ఇక ఇటీవల మీడియా సమావేశంలో రాజమౌళి ఈ సిరీస్ గురించి మాట్లాడుతూ.. 'బాహుబలిని థియేటర్‌లో దాదాపు 10 కోట్ల మంది మాత్రమే చూశారు. మిగతా వాళ్లు టెలివిజన్, ఓటీటీలో చూసి ఉంటారు. ప్రతిఒక్కరూ సినిమాను ఏదో ఒక మాధ్యమం ద్వారా చూస్తారు. అందరూ రెగ్యులర్ సినిమాలు మాత్రమే చూడరు. కేవలం యానిమేషన్ మూవీలను మాత్రమే ఆస్వాదించే వాళ్లూ ఉంటారు. ఆ ఆలోచనతోనే బాహుబలి యానిమేటెడ్ సిరీస్‌ను తీసుకొస్తున్నాం' అని అన్నారు.ప్రస్తుతం రాజమౌళి.. మహేశ్ బాబు ప్రాజెక్ట్ ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నారు. దీనికి 'మహారాజ్' అనే టైటిల్‌ను అనుకుంటున్నట్లు టాక్. వెండితెరపై సరికొత్త లుక్‌లో మహేశ్ కనిపించనున్నారు. ఆ పాత్ర కోసం ఆయన సన్నద్ధమవుతున్నారు. మహేశ్‌కు సంబంధించి మొత్తం ఎనిమిది లుక్స్‌ను జక్కన్న టీమ్ రెడీ చేసినట్లు టాక్.

# పూజ సరికొత్త ప్రయాణానికి సిద్ధం




దక్షిణాదితోపాటు.. ఇటు బాలీవుడ్‌లోనూ ఇప్పటికే తానెంటో నిరూపించుకుంది కథానాయిక పూజా హెగ్డే. గతేడాది 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్' చిత్రంతోనే సరిపెట్టుకున్న ఈ భామ.. ఇప్పుడు ఆ లోటును తీర్చడానికి వరుస సినిమాలతో తెరపై సందడి చేయడానికి ముస్తాబవుతోంది. ఆమె, అహాన్ శెట్టి జంటగా నటిస్తున్న చిత్రం 'సంకీ'. అద్నాన్ షేక్, యాసిర్ ఝూ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమా చిత్రీకరణను వచ్చే నెలలో ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. 'ఈ సినిమాతో పూజా హెగ్డే సరికొత్త ప్రయాణం ఆరంభం కానుంది. జూన్‌లో ఈ సినిమా షూటింగ్‌ను మొదలుపెట్టనున్నారు. ఇందులో భాగంగా ఈ సినిమాకు కీలకమైన యాక్షన్ సన్నివేశాలని చిత్రీకరించను న్నారు. దీని కోసం ముంబయిలో భారీ బ్జడెట్‌తో సెట్‌ను సిద్ధం చేసింది చిత్రబృందం. ఇందులో అహాన్, పూజ మధ్య కెమిస్ట్రీ సినిమాకే ప్రధాన ఆకర్షణగా ఉండబోతుంద'ని సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రేమకథా నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 14న విడుదల కానుంది.

# నెట్‌ఫ్లిక్స్‌తో రామ్ వెబ్ సీరిస్



కథానాయకుడు రామ్ త్వరలో 'డబుల్ ఇస్మార్ట్'తో ప్రేక్షకుల్ని పలకరించనున్నారు. ఈ సినిమా ప్రస్తుతం ముగింపు దశ చిత్రీకరణలో ఉంది. కానీ, దీని తర్వాత ఆయన చేయనున్న చిత్రమేదన్నది ఇంకా స్పష్టత ఇవ్వలేదు. అయితే ఇప్పుడాయన తదుపరి ప్రాజెక్ట్ గురించి ఓ ఆసక్తికర విషయం బయటకొచ్చింది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్.. రామ్‌తో ఓ వెబ్‌సిరీస్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం దీనికి సంబంధించిన చర్చలు చివరి దశలో ఉన్నాయని తెలిసింది. ఈ పనులన్నీ ఓ కొలిక్కి వచ్చాక దీన్ని అధికారికంగా ప్రకటించనున్నారు. ఇది వచ్చే ఏడాది సెట్స్‌పైకి వెళ్లనున్నట్లు ప్రచారం వినిపిస్తోంది. ఈలోపు రామ్ తన తదుపరి కొత్త సినిమాని పట్టాలెక్కించనున్నారు. ఈ కొత్త కబురుని ఈనెల 15న తన పుట్టినరోజు సందర్భంగా వినిపించనున్నట్లు తెలిసింది.

# 'కుబేర' కోసం ధనుష్ సాహసం


## 10 గంటల పాటు డంపింగ్ యార్డులో



తమిళ నటుడు ధనుష్ కథానాయకుడిగా రూపొందుతోన్న తాజా చిత్రం 'కుబేర'. ఆనంద్, గోదావరి, హ్యాపీడేస్, ఫిదా, లవ్‌స్టోరీ వంటి బ్లాక్ బస్టర్‌లు అందుకున్న శేఖర్ కమ్ముల ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. అక్కినేని నాగార్జున ప్రత్యేకపాత్ర పోషిస్తున్నారు. రష్మిక మందన్న కథానాయికగా నటిస్తుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి బ్యాంకాక్ షెడ్యూల్‌లో లీకైన ధనుష్, నాగార్జున లుక్‌లకు సినిమాపై అంచానాలు పెంచాయి. అయితే ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం ముంబైలో జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఈ షూటింగ్‌లో ధనుష్ చేసిన పనికి ప్రశంసలు కురిపిస్తున్నారు నెటిజన్లు. ఈ చిత్ర షూటింగ్ ముంబయిలోని అతి పెద్ద డంప్‌యార్డ్‌లో జరుగుతుండగా.. మూవీలోని సన్నివేశాలు సహజంగా రావడం కోసం ధనుష్ 10 గంటల సేపు మాస్క్ కూడా లేకుండా డంప్‌యార్డ్‌లో నటించారని చిత్రయూనిట్ ప్రకటించింది. దీంతో సినిమాపై అతడికున్న డెడికేషన్‌పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్మోహన్‌రావు కలిసి నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రానికి సంగీతం: దేవిశ్రీప్రసాద్, కెమెరా: నికేత్ బొమ్మి, నిర్మాతలు: సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్‌మోహన్‌రావు.

# దేవర ఎన్టీఆర్‌కు ప్రత్యేక మూవీ

## డైరెక్టర్ కొరటాల శివ కామెంట్స్




కొరటాల శివ దర్శకత్వంతో ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కుతోన్న యాక్షన్ డ్రామా 'దేవర'పై ఎన్టీఆర్ అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల ఆయన దీని గురించి మాట్లాడుతూ.. అభిమానులంతా కాలర్ ఎగరేసుకునేలాంటి సినిమా అని చెప్పడంతో ఆ అంచనాలు రెట్టింపయ్యాయి. తాజాగా దర్శకుడు చేసిన కామెంట్స్ ఫ్యాన్స్‌లో జోష్ పెంచుతున్నాయి. ఓ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇంటర్వ్యూలో పాల్గొన్న కొరటాల శివ 'దేవర' గురించి మాట్లాడుతూ.. 'ఇటీవల తారక్ కూడా దీని గురించి మాట్లాడాడు. ఎన్టీఆర్‌కు, ఆయన అభిమానులకు ఈ సినిమా కచ్చితంగా ప్రత్యేకంగా నిలుస్తుంది.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com